# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 25, నవంబర్ 2022 | 16 పేజీలు








డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరితగతిన

## పూర్తి చేయాలి

**రాష్ట్ర గృహ నిర్మాణ, రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి**





2లో...

భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త : డబుల్‌బెండ్ రూమ్ ఇండ్ల పనులు, లబ్దిదారుల ఎంపిక జనవరి 15లోపు పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, రోడ్ల భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ



2లో...

విద్యార్థులకు నాణ్యతతో కూడిన..

## భోజనం అందిస్తున్నాం

భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త : పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని, పకడ్బందీ నిర్వహణకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ భోజన పథకం పరిశీలన నిమిత్తం జెఆర్‌ఎం జాయింట్ రివ్యూ మిషన్ సభ్యుల బృందం జిల్లా కలెక్టర్‌ను చాంబర్‌లో కలిశారు. బృందంలో న్యూడిల్లీ చీఫ్ కన్సల్టెంట్ భూపేంద్రకుమార్, రాష్ట్ర విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య, డిప్యూటి డైరెక్టర్





ఒకరి భూమి

మరొకరికి పట్టా

రెవెన్యూ కార్యాలయాల చుట్టూ

రైతుల ప్రదక్షణలు

పట్టించుకోని అధికారులు

ధరణి పోర్టల్‌లో అన్నీ చిత్రవిచిత్రాలే

సమస్యలు పట్టించుకోవాలని రైతుల వేడుకోలు

# అన్నదాతల.. అరిగోస

**గుండాల, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి సమస్యలు అన్నదాతలను నేటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ధరణి పోర్టల్‌లో ఒకరి భూములు మరొకరికి పడటం, అసలు పట్టాదారునికి బదులు భూమిలేని వ్యక్తుల పేర్లు నమోదవ్వడం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ఏళ్లు గడిచిపోతున్నా రెవెన్యూ సమస్యలు తీరక అన్నదాతలు నేటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షణలు చేస్తున్నారు. ఆర్‌ఎస్‌ఆర్ (రీ సర్వే సెటిల్మెంట్ రిజిస్ట్రార్)లో ఉండాల్సిన భూముల కంటే సెంటు భూమి ఒక సర్వే నెంబర్‌లో ఎక్కువ నమోదు అయితే సదరు సర్వే నెంబర్‌లో భూములు కలిగిన రైతులు ఎటువంటి మార్పులు చేర్పులు చేసుకోవాలో తెలియని దుస్థితి నెలకొంది.

ఒకవేళ రైతు తన అవసరాల నిమిత్తం భూమి అమ్ముకోవడానికి రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే అట్టి సర్వే నెంబర్‌లో ఆర్‌ఎస్‌ఆర్ ఎక్కువ ఉన్నట్లయితే భూమి కొనుగోలు చేసుకున్న వ్యక్తులు భవిష్యత్‌లో ఎటువంటి చేర్పులు, మార్పులు చేసినా అందులో తనభూమి పోవాల్సిన పరిస్థితి. ఇది ఎదురైతే అందుకు రైతు తాను పూర్తి బాధ్యుడినని లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ప్రస్తుతం ధరణి పోర్టల్‌లో నెలకొంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్ ద్వారా నూతన పాస్ పుస్తకాలను జారీ చేసి రైతుబంధు నిధులను పొందిన అనేక మంది రైతుల భూములు ప్రస్తుత ధరణి పోర్టల్‌లో గల్లంతు అవుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వారసత్వంగా తమకు ఉండాల్సిన భూములు ఎలా తొలగింపునకు గురిచేస్తారని సంబంధిత రెవెన్యూ అధికారులను నిలదీస్తే ఎడిట్ ఆప్షన్ తమ చేతుల్లో



2లో..

## బుద్ధవనంలో పరవశించిన భూటాన్ బౌద్ధ భిక్షువులు

2లో..

**శిల్పాలు అపురూపాలు బుద్ధవనాన్ని కొనియాడిన భూటాన్ బౌద్ధ భిక్షువులు**

**వాస్తు, శిల్పకళను వివరించిన డా.ఈమని శివనాగిరెడ్డి**



నలుగురు దొంగల

## ముఠా అరెస్ట్

**-రూ.6లక్షల విలువైన బంగారం, వెండి అభరణాలు స్వాధీనం**

**-మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు**

మిర్యాలగూడ క్రైం, నవంబర్ 24 ప్రభాతవార్త ద్విచక్రవాహనంపై రెక్కి చేసి..రాత్రిళ్లు తాళాలను పగలగొట్టి చోరీలకు పాల్పడిన దొంగల ముఠా సభ్యులను గురువారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్‌లు కలిసి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒన్‌టౌన్ ఎస్‌ఐ బి.సుధీర్‌కుమార్ సిబ్బందితో కలిసి స్థానిక ఈదులగూడ చౌరస్తా వద్ద వాహన తనిఖీలను చేపట్టారన్నారు. అదే సమయంలో గ్రామర్, హోండాడియో

2లో...

## ఆన్‌లైన్‌లో బ్రేక్ దర్శనాల టికెట్లు

యాదగిరిగుట్ట,నవంబర్ 24 ప్రభాతవార్త : **యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు కొత్తగా దేవస్థానం వారు కల్పించిన బ్రేక్ దర్శనం టికెట్లు ఆన్లైన్ లో కూడా లభిస్తాయని ఆలయ అధికారులు గురువారం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు బ్రేక్ దర్శనాలు ఉంటాయని వివరించారు.**



# డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

సెక్రెటరీ సునీల్‌శర్మ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్లు, రోడ్ల భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా 100 శాతం సబ్సిడితో పేదలకు ఇండ్లు అందించే ప్రతిష్టాత్మక డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారని, రాష్ట్రంలో 18,300 కోట్లతో 2 లక్షల 91 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణి చేయడం జరుగుతుందని, 18,300 కోట్లకు గాను ఇప్పటికే 12 వేల కోట్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణికి సిద్దంగా ఉన్నాయని, గ్రేటర్ హైదరాబాద్‌కు మినహాయించి జిల్లాలో 66 వేల ఇండ్లు పూర్తి అయ్యాయని 40 వేల ఇండ్ల నిర్మాణం తుది దశలో ఉన్నాయని, అర్హులైన లబ్దిదారుల దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వస్తే లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేయాలని, మిగిలిన అర్హులైన దరఖాస్తులను వెయిటింగ్ లీస్టులో ఉంచి తదుపరి మంజూరులో ప్రాదాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ మాట్లాడుతూ అంతర్గత పనులకు సంబంధించి త్రాగునీరు, విద్యుత్, శివరేజి పనులను, అలాగే తేది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసేలా లైన్ డిపార్ట్‌మెంట్స్ పరస్పర సమన్వయంతో ముందుకు వెళ్లాలని, పంపిణికి సిద్దంగా ఉన్న ఇండ్లను మంత్రులు, శాసన సభ్యుల సమన్వయంతో అర్హులైన లబ్దిదారులకు అందించాలని తెలిపారు. పోడుభూముల సర్వే తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లెప్రకృతి వనాలు, తదితర అంశాలపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పోడుభూముల సర్వే పూర్తయిందని, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తయిన గ్రామాల్లో గ్రామ సభ నిర్వహన పూర్తి చేయాలని నవంబర్ 26 నాటికి పోడు భూములకు సంబందించి క్షేత్రస్థాయి సర్వే గ్రామసభలు పూర్తి చేయాలని సూచించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, ఆర్ అండ్ బి ఎక్జిగ్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య, కలెక్టరేట్ సూపరిండెంట్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల అరిగోస

(మొదటి పేజీ తరువాయి..)

లేదని దాటవేస్తుండడంతో అన్నదాతలు పడుతున్న ఇక్కట్లు అన్ని ఇన్ని కావు. గతంలో రిజిస్ట్రేషన్ డ్యాక్యుమెండ్ల ద్వారా భూములు కొనుగోలు చేసి పెండింగ్ ముటేషన్ కింద మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే సదరు సర్వే నెంబర్‌లో ఉండాల్సిన భూమికంటే అదనంగా ఒక సెంటు భూమి ఉన్నా సదరు ముటేషన్‌ను రెవెన్యు అధికారులు తిరస్కరణకు గురిచేస్తున్నారు. ఫలితంగా వేల రూపాయలను రైతులు కోల్పోతున్నారు. మండలంలోని అంబాల గ్రామానికి చెందిన అంబాల లక్ష్మి భర్త నర్సయ్య అనే బాధితురాలు నవంబర్ 30, 2006న అంబాల గ్రామానికి చెందిన అంబాల సత్తమ్మ నర్సయ్య అనే వ్యక్తుల నుండి సర్వే నెంబర్ 140ఉలో 17 గుంటలు, 140ఆ లో 35 గుంటల భూమిని డాక్యుమెంట్ నెంబర్ 3356/2006న రిజిస్ట్రేషన్ చేసుకుని 2017-18 అమైన్మెంట్ నెం.14 ద్వారా మోటేషన్ చేసుకుని నూతన పాస్ పుస్తకాలను పొందారు. రెండు పర్యాయాలు రైతుబంధు నిధులు సైతం పొందింది. దరణి పోర్టల్ రావడంతో తనభూమిని పూర్తిగా తొలగించడంతో రెవెన్యు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా ఫలితంలేకపోవడంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని అధికారుల ముందు గోడు వెల్లబోసుకుంది. దీంతో అప్రమత్తమైన అధికారులు సదరు బాధితురాలికి 29 గుంటల భూమిని చేర్చ గలిగారు.

మిగతా భూమిని చేర్చమని బాదిత మహిళ ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోవడంతో గురువారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న ఆందోళనను తెలుసుకుని వచ్చి ప్రజల సమక్ష్యంలో గోడు వెల్లబోసుకుంది. ఈ ధరణి కష్టాలు తీరకపోవడంతో తాము ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియని ఆయోమయ పరిస్థితులు నెలకొయ్యాయి.

ఈ సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ జ్యోతి బాధితురాలి దగ్గరికి వచ్చి సంఘటన వివరాలు తెలుసుకుని న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో లక్ష్మి ఆందోళన విరమించారు. ఇది ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలకు ఒక మచ్చు తునక మాత్రమే ఇలాంటి సంఘటనలు మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి. వాస్తవంగా రి సర్వే సెటిల్మెంట్ రిజిస్ట్రార్‌లో వ్యత్యాసాలను తొలగించి రికార్డుల సవరణ అవకాశాన్ని స్థానిక అధికారులకే అప్పగిస్తూ తహశీల్దారులనే బాధ్యులు చేస్తు గ్రామాల్లోని భూతగాదాలకు చెక్‌పెట్టె అవకాశాలు ఉన్నాయి.

# బుద్ధవనంలో పరవశించిన భూటాన్ బౌద్ధభిక్షువులు

నాగార్జునసాగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:

బుద్ధం చరణం గచ్ఛామి, ధమ్మం చరణం గచ్ఛామి, సంఘం చరణం గచ్ఛామి అంటూ భక్తి పారవశ్యాలతో బుద్ధవనంలో బౌద్ధభిక్షువులు సందడి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి పర్యాటకశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో బుధవారం నాడు జరిపిన సమావేశంలో బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో బుద్ధవనం వద్ద వారిని స్వాగతించి నాగార్జునకొండలో వెలిసిల్లిన బౌద్ధ సంస్కృతి, ఆచార్య నాగార్జున జీవిత చరిత్రలపై అవగాహన కల్పించే ఏర్పాట్లను చేశారు. అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య ప్రతినిధులైన భూటాన్‌లోని 24 జిల్లాల బౌద్ధ విహార నాయకులతో కూడిన ఉన్నతస్థాయి బృందం నాగార్జునసాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనం ఎంట్రెన్స్ ప్లాజా దగ్గర బుద్ధవనం అధికారులు కె.సుధన్‌రెడ్డి, క్రాంతిబాబు, డిఆర్.శ్యాంసుందరరావు, బౌద్ధ విషయ నిపుణులు, డా.ఈమని శివనాగిరెడ్డి స్వాగతం పలికారు. అనంతర ఎంట్రెన్స్ ప్లాజాలోని బౌద్ధ చిహ్నాలు, అశోక ధర్మచక్రం, బుద్ధపాదాలు, సమకాలీనదంపతి శిల్పాలను గురించి, బుద్ధవనంలోని బుద్ధచరిత వనం, జాతక శిల్పాలున్న జాతక వనం, ధ్యాన వనం, వివిధ దక్షిణాసియా దేశాల బౌద్ధవాస్తుకు అద్దం పడుతున్న స్థూపాలను నిర్మించిన స్థూపవనం గురించి బౌద్ధ భిక్షువులకు శివనాగిరెడ్డి వివరించారు. బుద్ధపాదాల వద్ద ప్రార్ధనల తరువాత బుద్ధవనంలోని బుద్ధుని జీవితంలోని ఐదు ప్రధాన ఘట్టాలైన సిద్ధార్ధుని జననం, మహాభినిష్క్రమణం, సంబోధిని సంతరించుకుని బుద్ధుడు కావటం, ధర్మ చక్రప్రవర్తనం, మహా పరినిర్వాణ శిల్పాలు తమనెంతో ఆటక్టుకొన్నాయని, బౌద్ధ భిక్షువు బృంద నాయకుడు, థింపులోని సెంట్రల్ మొనాస్టిక్ బాడీ, కార్యదర్శి, పూజ్య ఉగెన్ నాంగ్యాల్ అన్నారు. శ్రీలంక ప్రభుత్వం బహూకరించిన ధమ్మగంట, అవుకనబుద్ధుడు, మహాస్థూపం





చుట్టూ అమర్చిన వేలాది శిల్పాలు, బుద్ధుని జీవితం, బౌద్ధ ధమ్మానికి ప్రతీకలుగా ఉన్నాయని, మహాస్థూపం లోపలి ఆచార్య నాగార్జుని శిల్పం, బౌద్ధ వారసత్వ మ్యూజియంలోని శిల్పాలు, మొదటి అంతస్తులో, స్థూపంలోపల, పద్మదళాలతో తీర్చిదిద్దిన ఆకాశదృశ్యం, తలుపులపై దారు శిల్పాలను, అత్యంత ఆకర్షనీయంగా, సృజనాత్మకంగా ఏర్పాటు చేసిన బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్యను, అధికారులను న్యాంగాల్ ప్రశంసించారు. స్థూపం లోపల పంచధ్యాని బుద్ధుల ముందు ప్రార్ధనలు చేసిన బౌద్ధ భిక్షువులు బుద్ధవనంలోని స్థూపవనంలో ఉన్నా భూటాన్ స్థూపాన్ని తిలకించి ప్రదక్షణలు చేశారు. వివిధ దక్షిణాసియా దేశాల నమునా బౌద్ధ స్థూపాల గురించి శివనాగిరెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో భూటాన్‌కు చెందిన థింపూలోని మొనాస్టిక్ డెవలప్‌మెంట్ కార్యాలయం ప్రధాన బౌద్ధాచార్యలు, ఇంకా, హా, వాంగ్డి, దగన, సిరంగ్, బుంధాంగ్, త్రాంగ్సా, రంగాంగ్, లుత్సే, మోన్‌గర్, త్రాషి, జోంబార్, త్రాషింగాంగ్ బుద్ధవిహారాల ప్రతినిధులు, కార్యదర్శులు, ఆడిటర్లు, లామానెటెన్‌లు బుద్ధవనాన్ని సందర్శించారని, బుద్ధవనంలో భూటాన్ విహారం తోపాలను నిర్మించటానికి ఆసక్తి కనబర్చారని, తమకు తెలంగాణ ప్రభుత్వం అందించిన సాదర స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారని శివనాగిరెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్‌కు వెళ్లే దారిలో బస్సులో ఉన్న భూటాన్ బౌద్ధభిక్షువులకు తెలంగాణలో బౌద్ధ నాగార్జునకొండ ఆచార్య నాగార్జున చరిత్ర, బౌద్ధశిల్పకళ బుద్ధవనంలో ప్రతిబింబించిన తీరును శివనాగిరెడ్డి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆఫీసర్ ఆన్‌డ్యూటీ కె.సుదన్‌రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.క్రాంతిబాబు, డిజైన్స్ ఇన్‌చార్జీ శ్యాంసుందరరావు, బుద్ధిస్ట్ ఎక్స్‌ఫర్ట్ కన్సల్టెంట్, డా.ఈమని శివనాగిరెడ్డిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రసాద్ ఉండగా వారి వెంట విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి ఉన్నారు. మిషన్ సభ్యులు బొమ్మలరామారం, తుర్కపల్లి, భువనగిరి మండలాల్లో కొన్ని స్కూళ్లలో మద్యాహ్న బోజన పథకం నిర్వహిస్తున్న తీరును కిచన్ గార్డెన్‌లోనే పిల్లలకు అందించే మెను వివరాలను విద్యార్థుల ఎత్తు, బరువులను పరిశీలించారు. బియ్యం సరఫరాల విదానాన్ని, కుకింగ్ విదానాన్ని అడిగి తెలుసుకున్నారు. మద్యాహ్న బోజన రుచిని పరిశీలించారు. అలాగే బియ్యం నిల్వ చేయడంలో తేమ తగలకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని వంట చేసే ముందుకు బియ్యంలో పురుగులేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభ్యులు అందించిన సూచనలతో భోజన పథకం నిర్వహణ ఇంకా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, మద్యాహ్న బోజనం ఏర్పాటుచేసే సిబ్బందికి ఏప్రాన్ దుస్తువులు అందించడం జరిగిందని, కిచన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాద్యాయులను ఆదేశించడం జరిగిందన్నారు.

# ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలి

గుండాల, నవంబర్ 24 ప్రభాతవార్త :



నిత్యం సమస్యల సుడిగుండంలో ఉన్న ధరణి పోర్టల్‌ను తక్షణమే ఎత్తివేయాలని మండల కాంగ్రెస్ కమిటి ఆద్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రైతాంగాని నడ్డి విరుస్తుందని ఆరోపించారు. ఏకకాలంలో రుణమాఫి చేయాలని, ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడి వినతిపత్రాన్ని తహశీల్దార్ జ్యోతికి అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి, నూనెముంతల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్, మాజి జెడ్పిటిసి కోలుకొండ యాదగిరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, నాయకులు ఏలూరి రాంరెడ్డి, కుమ్మరికుంట్ల రాజారత్నం, పొన్నగాని నారాయణ, అన్నెపర్తి యాదగిరి, చంద్రగిరి రాజు, తుమ్మ డెన్సీస్‌రెడ్డి, దంతూరి మల్లయ్య, గూడ మదుసూదన్, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, ఆకుల రమేష్, జక్కుల రాములు, లింగాల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు దొంగల ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ద్విచక్రవాలపై నలుగురు యువకులు పట్టణంలోకి వస్తూ పోలీసులను గుర్తించి పరారయ్యేందుకు ప్రయత్నించారన్నారు. వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా చోరీల విషయం వెలుగు చూసిందన్నారు. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన డిసిఎం డ్రైవర్ సట్టి అశోక్ ప్రస్తుతం పట్టణంలోని గీతామందిర్ వద్ద నివాసం ఉంటున్నట్లు చెప్పారు. అదే విధంగా కోదాడ పట్టణకేంద్రంలోని బ్రహ్మంగారి వీధి నివాసి నాగదాసరి వనిసిమిరెడ్డి, దీగుంట్ల ఉపేందర్, అదే ఏరియాలోని శ్రీనివాస్‌కాలనీ వాసి వాటర్‌ప్లాంట్ వర్కర్ మునుగంటి గోపిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరంతా ముఠాగా ఏర్పడి మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 4, సూర్యాపేట జిల్లా చిలుకూరు, వేములపల్లి పరిధిలో 2 కలిపి మొత్తం అరు చోరీలు చేశారన్నారు. వారి నుండి రూ.6లక్షల విలువైన 72 గ్రాముల బంగారం, 1100 గ్రాముల వెండి, గ్రామర్ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వేరే వేరు కేసుల్లో హుజూర్‌నగర్ సబ్జైలుకు వెళ్లిన వీరంత ఒకరికొకరూ పరిచయమై మూడు నెలల క్రితం జైలు నుంచి విడుదలయ్యాక వరస దొంగతనాలు చేసినట్లు చెప్పారు. కేసు చేధించిన సిఐ రాఘవేందర్, ఎస్ఐలు సుధీర్‌కుమార్, జి.నరిసింహులు, కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.రామకృష్ణలను డిఎస్‌పి అభినందించారు.

# అక్రమ మద్యం పట్టివేత..!

**-ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ దాడుల్లో సుమారు 18 కాటన్లు స్వాధీనం..!**

**-గుట్టుగా విచారణ..!**

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 24 ప్రభాతవార*

ఈ లిక్కర్ గోవా నుండి తెచి చ్చనం..వైన్ స్,బెల్ట్‌షాపు రేట్ల కంటే తక్కువే ఇస్తామంటూ మిర్యాలగూడ ప్రాంతంలోని కొందరూ అక్రమ మద్యం విక్రయాలు సాగిస్తుండగా..విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సభ్యులు మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మకాలనీ లేఅవుట్-4లో ఈ నెల 23న రాత్రి భారీగా అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. రాయల్‌స్టాగ్, బ్లెండర్స్ స్ప్రైడ్, యాంటికుటీ, ఇతర కాస్ట్లీ మద్యం సుమారు 18 కాటన్లు పట్టుబడినట్లు తెలుస్తోంది. లిక్కర్ విలువ సుమారు రూ.2లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేశారు. అయితే ఈ లిక్కర్ ఎన్నోళ్ళుగా సరఫరా చేస్తుండ్రు. కల్తీ ఏమైనా చేస్తాన్నారా, ఎందుకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారన్న విషయమై సదరు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అధికారుల బృందం గుట్టుగా విచారణ చేస్తున్నట్లు సమాచారం. అయితే గోవా లిక్కర్ పేరిట మద్యం విక్రయ దందా నల్లగొండ డివిజన్ పరిధిలోని తిప్పర్తి కేంద్రంగా సాగుతోందని అధికారులు ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా..

**-రైతులకు వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలి**

**-నియోజకవర్గ ఇంచార్జి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి**

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 24 ప్రభాతవార*



పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు రైతు సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పిసిసి కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జి అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర వ్వహించిన అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, ధరణిపోర్టల్‌లో సమస్యలు పరిష ్కరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోడుభూములను సాగు చేసుకున్న వాళ్లందరికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో కాంగ్రెస్ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి , నాయకులు అవుల బక్కారెడ్డి, మేడ సురేందర్‌రెడ్డి, కాకునూరి బసవయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, మెరుగు శ్రీనివాస్, తమ్మన్న, పీతాంబరెడ్డి, లింగయ్యయాదవ్, తలకొప్పుల సైదులుమాదిగ, వెంకన్న, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు రైతులకు వెంటనే నగదు చెల్లించాలని : బంటు

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 24 ప్రభాతవార*



ధాన్యం కొనుగోలు చేసిన మిల్లర్లు రైతులకు వెంటనే నగదు చెల్లించాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు గురువారం మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని సమ ర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం కొంటున్న మిల్లర్లు నగదు చెల్లింపులో సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ధాన్యం నగదు చెల్లి ంపులకు 30రోజులు వాయిదా పెడుతున్నారని, దీంతో కోత మిషన్లు, ట్రాక్టర్ల కిరాయిలు చెల్లించడం కోసం రైతులు అర్థిక ఇబ ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అవసరాల కోసం రైతులు డబ్బులు కావాలని కోరితే క్యాష్ కటింగ్ పేరుతో మిల్లర్లు వదకు రూపాయి చొప్పున తగ్గిస్తునా న్నరని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దీరావత్ లింగానాయక్, గువ్వల శేఖర్, రాజేష్, లక్ష్మతి తదితరులు పాల్గొన్నారు.

# దేశం యావత్తు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది

**ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

*తుంగతుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త:*

దేశం యావత్తు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు గురువారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మాట్లాడారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కి దక్కిందన్నారు. దళిత బంధు. ఆసరా పెన్షన్లు. రైతుబంధు కల్యాణ లక్ష్మి ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో ప్రవేశపెట్టడంతో ఆయా రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. బండ రామారం గ్రామపంచాయతీలో 25 లక్షల వ్యయంతో మూడు లక్షల కెపాసిటీ గల రక్షిత మిషన్ భగీరథ ట్యాంకును ప్రారంభించి అనంతరం సుమారు 25 లక్షల నిర్మించిన వైకుంఠధామం, పార్కులను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల ప్రయోజనాల దిశ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని కోరారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. బండ రామారం నుండి గుండె పోరుకు వెళ్లే బీటీ రోడ్డును తక్షణమే మత్తులకు నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గానికి ఈ దఫలో 500 దళిత బంధు రావడం జరుగుతుందని, స్థలమున్న ప్రతి ఒక్కరు మూడు లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం కట్టుకోవడానికి, నియోజకవర్గానికి 1000 ఇండ్లు రానున్నట్లు తెలిపారు. ప్రతి అవకాశములో ముఖ్యమంత్రి కేసీఆర్ కు వెన్నంటు ఉండాలని కోరారు. కాంగ్రెస్ నుండి పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కేసీఆర్ వెంట నడవాలని నిశ్చయించుకున్నారని అన్నారు. కులాలకు మతాలకు అతీతంగా కెసిఆర్ కు అండగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రణీత జయచంద్ర రెడ్డి, గడ్డముప్పలయ్య, ఆకారపు సైదులు, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండ గాని రాములు గౌడ్, కటక వెంకటేశ్వర్లు, పులుసు యాదగిరి గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, శ్రీను, పులుసు వెంకటనారాయణ, తునికి సాయిలు, లక్ష్మి, గుణగంటి సంతోష్, తాసిల్దార్ రాంప్రసాద్, మిషన్ భగీరథ ఈ ఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సామజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

*ఆలేరు టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

అన్ని సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్నా ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి లు అన్నారు. గురువారం న పట్టణ కేంద్రంలో ఎమ్మెల్సీ సిడిపి 10 లక్ష రూపాయల నిధులతో పద్మశాలి సంఘం భవనంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశంలో ఎక్కడి లేనివిధంగా చేనేత కార్మిక రంగానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అని పేర్కొన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆలేరు మున్సిపాలిటీ పదో వార్డు కు చెందిన కోనాపురం నాగరాజు కు దళిత బంధు పథకం ద్వారా స్వరాజ్ ట్రాక్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశ్, బోట్ల పరమేశ్వర్, పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, కుండే సంపత్, మహమూద్, ఎండీ ఫయాజ్, షాబూ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ రద్దు చేయాలని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*మోతె, నవంబర్ 24, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వ్యవస్థను రద్దు చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , కిసాన్ సెల్ రాష్ట్రకో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉత్తమ్ పద్మ వతి పిలుపుమేరకు ధర్నా నిర్వహించి తాసిల్దార్ యాదగిరి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన వాగ్దానం రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాదా బైనమను క్రమబద్ధీకరణ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో వారం రోజుల్లోనే డబ్బులు పడేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పత్తి వేసి నష్టపోయిన పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా రైతుల పక్షాన రైతుల సంక్షేమం కోసం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గౌని గోపాల్ , ఎంపీటీసీ దైద పున్నమ్మ ,మాజీ ఎంపీటీసీ శ్రీను, సీనియర్ నాయకులు సామ రాంరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉపసర్పంచ్, వార్డ్ మెంబెర్స్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ఎగుమతులు వేగవంతం చేయాలి

*పెన్‌పహాడ్ నవంబర్ 24 ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలని జిల్లా మానిటరింగ్ అధికారి కమలాకర్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని చీదేళ్ల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం తేమ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు మ్యాచర్ చూసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు అనంతరం రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, రవీందర్ ,వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణం ఒకటే.. కానీ.. కౌంటర్లు రెండు..

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు..**

*నూతనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

దుకాణం ఒకటే..కానీ..కౌంటర్లు రెండుగా ఏర్పాటు చేసి తమ ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకానికి పాల్పడుతున్నారూ మండల కేంద్రంలోని శ్రీనిధి మద్యం దుకాణదారులు. ఒకే లైసెన్స్ కలిగి ఉండి రెండు దుకాణాలు ఎలా నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక కౌంటర్లో రిటైల్, ఒక కౌంటర్ లో హోల్ సేల్ నడపాలనే నియమం ఎక్కడా లేదని, కానీ వీరు మాత్రం యదేచ్చగా రెండు కౌంటర్లు నిర్వహిస్తున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని మద్యం వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మంచి బ్రాండ్లు తాగాలని ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టి మంచి బ్రాండ్లను కొనుగోలు చేసినా అది కాస్త కల్తీ కావడంతో ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇంత బహిరంగంగా రెండు కౌంటర్లు పెట్టి మద్యాన్ని విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడం పట్ల వారి ఆంతర్యం ఏమిటనేది మద్యం ప్రియుల్లో శోచనీయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకుని వినియోగదారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు

## కారోబార్లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

*నూతనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామపంచాయతీల విధులు నిర్వహిస్తున్న కారోబార్లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని డిఎల్‌పిఓ సాంబిరెడ్డికి గురువారం మండల కేంద్రంలో వినతి పత్రాన్ని కారు బార్ల సంఘం ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు వాటర్‌మన్‌లకు కూడా ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వేతన పెంపు విషయంలో ఆలోచింపజేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో సాంబయ్య వెంకన్న పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని నిరసన వినతి పత్రం అందజేత

*నూతనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

టీపీసీసీ అధ్యక్షుడు ఏనుముల రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదే శానుసారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని,రైతు రుణమాఫీ చేయాలని మండల కేంద్రంలోని తహసిల్దార్కార్యాలయం ఎదుటదు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేసి అనంతరం తహశీల్దార్ జమీరుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా రైతుల పక్షాన నిరంకుశ ధరణి తో కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు ధరణి పోర్టర్ లో అవ కతవకలు, పంట రుణమాఫీపై, రైతు బీమా, రైతుబంధు అందని రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందుకే రైతుల కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రైతు కోసం రైతు సంక్షేమం కోసం శ్రీ రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడం రైతులకు మేలు చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో . స్థానిక సర్పంచ్ తీగల కరుణ శ్రీ గీతారెడ్డి గుర్రం సత్యనారాయణ మాటాటి రామస్వామి నాయకులు మహేశ్వరం చంద్రకళ బొడ్డు పెల్లి అంజయ్య జటంగి గణేష్. బండపల్లి సాగర్ పశువుల అశోక్ రామచంద్రయ్య ప్రసాద్ మహేష్ మధు కృష్ణ అశోక్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కెసిఆర్ సర్కార్

**- డిసిసి కె.శంకర్‌నాయక్**

*దామరచర్ల నవంబర్ 24 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమం మరిచి వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న కెసిఆర్ సరా ్కర్‌ను గద్దె దించే రోజు దగ్గరపడిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకుదామరచర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ధరణి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఏళ్ల తరబడి పోడు భూములు వ్యవసాయం చేస్తున్న రైతులకు వెంటనే పట్టాలు అందించాలని, కాంగ్రెస్‌హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములను నిషేధిత జాబితాలో పెట్టడం అన్యాయమన్నారు. వాటికి వెంటనే పట్టాలు అందించాలని, కౌలు రైతులకు కూడా రైతు బంధు, రైతు బీమా అందించాలని అన్నారు. ఒకేసారి రైతులకు రుణమాఫీ చేయాలని



అన్నారు. రైతుల సంక్షేమంపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత ్వ తీరును మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతుపక్షాన ఉద్యమిస్తామనా ్నరు. ఈ కార్య క్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లింగానాయక్, నెహ్రునాయక్, వసంత్‌కుమార్, కొము ్మ దాసు, చెన్నయ్య, దుర్గ, సుభానీ, ఎండి.సద్దాం, తాళ్లపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

*తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త*

రైతుల సమస ్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ డిమాండ్‌చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కారా ్యలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రభుత ్వం రైతుల రుణమాఫీ చేయకుండా ఇబ ్బంది పెడుతుందని చెప్పారు. ధరణి పోర్టులో రైతులకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించక పోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్‌లో ఏరా ్పటు చేసిన ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాలలో రైతులు ధాన్యం పోసి రోజుల తరబడి పడిగాపులు పడవలసివస్తుందని ఆయన చెప్పారు. తేమ, తాలు ఎక్కువ ఉందనే పేరుతో కాంటాలు వేయ కుండా రైతులను ఇబ్బ ంది పెడుతునా ్నరని చెపా ్పరు. ధర్నా అనంతరం తహసిల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు పాలకుర్తి రాజయ్య, ఎంపిటిసి జమీలాల్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్, రవీందర్, శ్రీను, బందెల రవి, మల్లయ్య, లింగయ ్య, అబ్బాస్, బడుగుల యాదగిరి, నాయిని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనా ్నరు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా స్పందనలో వెల్‌కమ్ పార్టీ సంబరాలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా వెల్ కమ్ పార్టీ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ యడవెల్లి వెంకటరెడ్డి, కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌రెడ్డిలు మాట్లాడుతూ విదా ్యర్థినీ, వి ద్యార్థులు ప్రణాళికబద్దంగా విద్య నభ్యసించి రానున్న వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. విద్యార్థులు సక్రమంగా కష ్టపడి విద్యనభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ ఏర్పడుతుందని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్య నభ్యసించాలని ఆయన పేర్కొనా ్నరు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సినీ




గేయాలకు అనుగుణంగా ప్రదర్శి ంచిన సాంస ్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమారాణి, కొప్పుల సై దిరెడ్డి, ఆంజనేయులు, సతీష్, నగేష్, శ్రీనివాస్, చారి, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికునికి ఆర్థిక సహాయం

*తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు నెల రోజుల క్రితం ఈత చెట్టుపై నుండి పడి గాయాల పాలైన తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామ గీత కార్మికుడు కారుపోతుల శ్రీనుగౌడ్ కుటుంబానికి అభ్యుదయ యువజన సమాఖ్య యూత్ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఇంటి వద్ద గురువారం అందజేశారు. యూత్ అధ్యక్షుడు పాలబిందె ల కృష్ణ మాట్లాడుతూ యూత్ సభ్యులము అందరం కలిసి గాయపడిన గీత కార్మికుడికి ఆర్థిక సహాయం చేసి ఆ దుకోవాలనే ఉద్దేశ్యంతో రూ.20 వేలు వసూలు అందించామని చెప్పారు. ఈ కా ర్యక్రమంలో యూత్ గౌరవ అధ్య క్షుడు కాకర్ల రమేష్, యూత్ మాజీ అధ్యక్షులు దయాయాదవ్, మహేష్, ఉపాధ్యక్షులు దోర్నాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్, సురేష్, రాజు, అంజి, సర్దార్ రాజన్న, యాకన్న, రమేష్, మహేష్, ప్రవీణ్, ఇందుకుమార్ పాల్గొన్నారు.

# ఫైలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

*దామరచర్ల నవంబర్ 24 ప్రభాతవార్త*

ఫైలేరియా (బోదకాలు) వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి దుర్గయ ్య అన్నారు. గురువారం స్థానిక పిహెచ్‌సిలో ఫైలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దోమకాటు వలన వచ్చే ఫైలేరియా వ్యాధి వలన అనేక రుగ్మతలు వస్తాయని, అందువలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమకాటుకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు. అనంతరం 34 మంది ఫైలేరియా



రోగులకు అనువైన పలు రకాల వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో కేసా రవి, మండల వైద్యాధికారి శ్రీనాధ్, వెంకయ్య, శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ చేయూత

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని శివాజీ నగర్‌కు చెందిన పోతుగంటి నరేష్ ఇటీవల చేపల వేటకు వెళ్లి చెరువులోపడి మృతి చెందటంతో నేరేడు చర్ల లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో గురువారం రూ.10 వేల ఆర్థిక సహాయంతో పాటు కి ్వంటా బియ ్యం కుటుంబ సభ్యులకు అందజేసి బాసటగా నిలిచారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క ్లబ్ అధ్యక్షుడుయడవెల్లి సత ్యనారాయణరెడ్డి, మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, బట్టు మధు, కార ్యదర్శి జిలకర రామస్వామి, ఉపాధ ్యక్షులు కర్రి సూర ్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, కట్ట శ్రీనివాసరెడ్డి,ఎస్‌కె.యూసుఫ్, ఎన్.కోటిరెడ్డి, చిత్రం విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణమునకు రూ.5 లక్షలు విరాళం

*మేళ్ళచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో నిరి ్మస్తున్న శ్రీచెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణ పనులకు గురువారం స్థానిక భక్తులు గాయం నారపరెడ్డి జ్ఞాపకార్థం కుమారులు శ్రీనివాసరెడ్డి, వీరబాబురెడ్డి, రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులు రూ.5 లక్షల విరాళంను ప్రకటించి వెంటనే రూ.3 లక్షల చెక్కును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. మరికొద్ది రోజుల్లో మిగతా రూ.2 లక్షలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మరా ్యదలతో ఆశీర్వదించి సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, పత్తిపాటి నాగిరెడ్డి, బూదాటి వెంకటరెడ్డితో పాటు నిర్మాణ కమిటిల సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# తపాల బీమాను ఉపయోగించుకోవాలి



*మేళ్ళచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం గ్రామంలో గురువారం జరిగిన గ్రామీణ తపాలా జీవిత బీమా అవగాహన సదస్సులోఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, సర్పంచ్ మైలా మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు తపాలా జీవిత బీమా సౌకర్యం పొందాలని, జీవిత బీమా సౌకర్యంను సద్వినియోగపరుచుకోవాలని, ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. తదుపరి జీవిత బీమా వివరాల కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్య క్రమాలలో తపాలా శాఖ అధికారులు లక్ష్మి, సిహెచ్.నాగేశ్వరరావు, కోటయ్యతో పాటు పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొనా ్నరు.

# అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

*అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్కవరం గ్రామంలోని రామాలయంలో గురువారం అయ్యప్ప దీక్షాదారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప దీక్షాదారులకు పలువురు బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ కూరపాటి భూపతి, ఉపసర్పంచ్ ఎస్‌కె కబీర్‌సాహెబ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి, గ్రామ పెద్దలు, 12 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త



టిపిసిసి ఆదేశాల మేరకు గురువారం మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సూచనల ప్రకారం మండలంలోని రైతులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్‌రెడ్డి, దేగ కొండయ్య, వైస్ ఎంపిపి రామా, గరిడేపల్లి సైదులు, ముత్తినేని కోటేశ్వరరావు, భూక్యా రవి, నెల్లూరి వెంకటప్పయ్య, నెల్లూరి వినయ్, హరిప్రసాద , గొట్టెముక్కల బాబూరావు, పల్లె చుక్కయ్య, కనగాల వీరయ్య, బోడెపూడి సత్యనారాయణ, ఏటుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

అనంతగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త



విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తొలిమెట్టు నోడల్ అధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని గోండ్రియాల ప్రాథమిక పాఠశాలలో తరగతి గది పాఠ్య బోధనను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయులు పీరియడ్ ప్రణాళికతో పాటు బోధనోపకరణాలు వినియోగిస్తూ బోధించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పి హమీద్, ప్రధానోపాధ్యాయుడు నందిపాటి సుధాకర్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, రావెళ్ళ శ్రీనివాసరావు, సిఆర్‌పి వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్లేయింగ్ బాల్ ఉత్తమ క్రీడాకారుల కెప్టెన్‌గా పడిశాల లవన్ ఎంపిక

మునగాల, నవంబర్ 24 ప్రభాతవార్త

తెలంగాణ ప్లయింగ్ బాల్ ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసినట్లుగా తెలంగాణ ప్లయింగ్ బాల్ సెక్రటరీ ప్రకాష్ తెలిపారు. నవంబర్ 25 నుండి 27 వరకు భోపాల్‌లో జరగబోయే 2వ సీనియర్ ఆలిండియా టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. మంచి క్రీడా నైపుణ్యం కలిగిన మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన పడిశాల లవన్‌ను కెప్టెన్‌గా నియమించినట్లు తెలంగాణ ప్రెసిడెంట్ బాలరాజు, కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి ఎండి నిజాముద్దీన్‌లు తెలిపారు.

## ఉద్యోగాలకు కిట్స్ విద్యార్థినిల ఎంపిక

కోదాడ రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు టెక్నికల్ రౌండ్‌లో 54 మంది ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ జోంగ్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోంగ్ కంపెనీ ప్రతినిధులు, మానవ వనరుల విభాగానికి సిహెచ్ ప్రనీత్, రంగాలాల్, జగదీష్‌లు విద్యార్థినిలకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. టెక్నికల్ రౌండ్‌కు ఎంపికైన విద్యార్థినిలను అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్. నాగార్జునరావు అభినందనలు తెలిపారు.

## అనురాగ్‌లో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన

అనంతగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది మంచి విద్యార్థి లక్షణం కాదని, ర్యాగింగ్ చేయడం వలన ఎదుటివారు మానసికంగా చాలా ఇబ్బందులు పడతారన్నారు. అదే విధంగా ర్యాగింగ్ చేయడం వలన చట్టపరమైన సమస్యలు ఎదుర్కొని ర్యాగింగ్ చేసిన విద్యార్థులు కూడా ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇలాంటి చర్యలకు ఏ విద్యార్థి పాల్పడవద్దన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, క్రిమినల్ కేసులలో ఉన్న విద్యార్థులకు భవిష్యత్‌లో ఉన్నత చదువు విషయంలో, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విషయంలోనూ సమస్యలు తలెత్తి భవిష్యత్ విచ్ఛిన్నమవుతుందన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ర్యాగింగ్ చేసినట్లు కేసు నమోదైతే ఆరు నెలల నుండి మూడేళ్ళ వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపర్చుట, భయపెట్టి, భయం కలిగేటట్లు చేయుట, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం వంటి అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్ ఒక విష సంస్కృతి అని, దానికి అందరూ దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఇంచార్జి ఎస్ఐ ఐలయ్య, కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్, కళాశాల సిబ్బంది, ఎస్ఐలు నాగభూషణం, సురేష్, జిల్లా షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ తీరుతో రైతులకు తీరని అన్యాయం

కోదాడ రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేళ్ళు అవుతున్నా రాష్ట్రంలో రైతుల సమస్యలను పూర్తిగా విఫలమైందని టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ధరణి పోర్టల్ వచ్చిన నాటి నుండి అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న రైతులు తమ భూములకు పాస్ పుస్తకాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పాత పద్ధతిలోనే రైతుల భూములకు హక్కులు కల్పించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కూడా అమలు చేయకుండా రైతులను రైతులను మోసం చేసిందన్నారు. పోడు భూములతో పాటు దళితులు సాగు చేసు కుంటున్న అసైన్డ్ భూములకు ఎస్సీ, ఎస్టీలకు పట్టాలిచ్చి హక్కులు కల్పించాలన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మీటర్లు బిగించకుండా చూసి రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించాలన్నారు. రైతు భీమాను రూ. 10 లక్షలకు పెంచ దంతో పాటు రైతుబంధు సొమ్మును సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు ఆవుదొడ్డి ధనమూర్తి, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, గంధం యాదగిరి, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, కాంపాటి శ్రీను, ఒరుగంటి శ్రీనివాసరెడ్డి, బాల్‌రెడ్డి, పాలూరి సత్యనారాయణ, సైదిబాబు, గులాం ఎస్‌దాని, ముస్తఫా, రజనీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరి చరిత్రను మనందరం అధ్యయనం చేయాలి

కోదాడ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన ఊరు మన చరిత్ర గురించి తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యాశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్తంగా డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు మన ఊరు మన చరిత్ర అనే పేరుతో నూతనంగా ప్రాజెక్టును ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి ఫైనల్ ఇయర్‌లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి. సదరు అంశం మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మన ఊరి చరిత్రను మనందరం అధ్య యనం చేయాలని అది మనందరి భాధ్యత అన్నారు. నూతన రాష్ట్రంలో గ్రామ చరిత్రలు పునర్నిర్మించి నూతన చరిత్ర నిర్మాణానికి క్షేత్ర స్థాయిలో అధ్యాపకులు, ఆచార్యులు, విద్యార్థులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నందిగామ నిర్మలకుమారి మాట్లాడుతూ జిల్లా ఊరు ఉమ్మడి ఆస్తి అని, దేశ సాంస్కృతిక సామాజిక అస్తిత్వానికి సూక్ష్మ రూపమని, ఊరి చరిత్రల సమాహారమే రాష్ట్ర చరిత్రకు మూల వనరు అయినందున గ్రామ ఉనికిని, అస్తిత్వాన్ని, సాంస్కృతిక విలక్షణతను క్రోడీకరించి సరికొత్త చరిత్రను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సత్యవాణికుమారి, రామారావు, శ్రీదేవి, సుమలత, శ్రీలక్ష్మి, స్వప్న, నాగయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం

నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గాను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ముందుకు వచ్చి గురువారం విరాళం ప్రకటించారు. గ్రామ సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి రూ. 10 వేలు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు రూ. 10 వేలు, స్థానిక నాయకులు వెంపటి రామారావు రూ. 15 వేలు, పసుపులేటి శ్రీనివాస్ రూ. 15 వేలు విరాళాన్ని ఎస్ఐ ఎం. ఏడుకొండలుకు అందజేశారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలన్నారు. విరాళం అందజేసిన వారిని ఎస్ఐ అభినందించారు. నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నిరసనలు

మేళ్ళచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త



స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గేటు ముందు కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధరణి, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా ఇంకా పలు పథకాల లోటు పాట్లపై, అవకతవకలపై లిఖితపూర్వకమైన వినతిపత్రాన్ని రెవిన్యూ అధి కారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, శెట్టి రామచంద్రరావు, సోమిరెడ్డి వెంకటరెడ్డి, రామకృష్ణ, బాలరాజు, బండ్ల భిక్షమయ్య,ముడెం శ్రీనివాసరెడ్డి తోపాటు పలువురు రైతులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



హాలియా, ప్రభాతవార్త.

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అదేశాలనుసారం అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన రైతన్న కోసం కాంగ్రెస్ పోరాటం, నిరసన, ధర్నా కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జాబితాలో ఉంచిన ప్రతి గుంటను జాబితా నుంచి తొలగించి గ్రామ పంచాయతీ సభలో అగ్రామాల భూమి వివాదాలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు. 2004లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పాలసీని అమలు చేయడానికి ప్రతి ఎకరం సర్వే చేసి రైతుల భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించి రాష్ట్ర శాసనసభలో వెంటనే భూమి టైటిల్ గ్యారంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, రావుల శ్రీనివాస్, స్వామినాయక్, పొదిల కృష్ణ, చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, మజార్, భానుచందర్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, రమణారెడ్డి, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గౌస్, నామని సుధాకర్, నకిరేకంటి సైదులు, యాచారం వెంకట్‌రెడ్డి, అబ్బాస్, సింగారపు నగేష్, యడవల్లి రంజిత్, అజ్జు, సాజిద్, దండం రాంరెడ్డి, పానుగంటి కోటయ్య, శ్రీను, అనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణీ పోర్టల్ రద్దు చేయాలి-అర్హులైన రైతులకు అసైన్డ్ పట్టాలు ఇవ్వాలి



పెద్దఅడిశర్లపల్లి,నవంబర్24,ప్రభాతవార్త:

రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వీరబోయిన యల్లయ్య అన్నారు,టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు,అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ధరణీ పోర్టల్‌ను రద్దు చేసి అర్హులైన రైతులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.దర్నా కార్యక్రమం అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు బోడియా నాయక్,మండల ప్రదాన కార్యదర్శి ఆడెపు సతీష్ నాయకులు శ్రీనివాస్,చ ంద్రారెడ్డి,రాంరెడ్డి,రుక్మారెడ్డి,ఆంజనేయులు,రమేష్,పేర్ల కొండల్, నరేందర్, సైదులు, నర్సింహ్మా,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దు చేయాలి



భువనగిరి టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దు చేయాలని పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరుకు డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వెబసైట్ వల్ల ప్రభుత్వం అసలైన రైతులను మోసం చేస్తూ భూ దళారులకు కొమ్ముకాస్తుందని కాబట్టి దీన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏకకాలంలో రైతు రుణమాఫి ఇప్పటి వరకు చేయలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతు చట్టాలను అమలు చేసి వారికి న్యాయం చేయాలని, రైతుబీమా, రైతుబందు అర్హులైన రైతులు అందరికీ సకాలంలో అందజేయాలని, పోడు భూములకు, సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోట పెద్దస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు నానెం కృష్ణాగౌడ్, నుచ్చు నాగయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిక్కుల వెంకటేశం, నాయకులు వల్లందాస్ ఆదినారాయణ, ఎండి.మజహార్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పిట్టల రజిత, ఎడ్ల శ్రీనివాస్, వెంకటేశం, తంగళ్ళపల్లి శ్రీనివాస్, బింగి బిక్షపతి, ఎల్లంల జంగయ్య, కోట మహేందర్, బాబూరి నరసింహ, మట్ట శంకర్‌బాబు, ఐలయ్య, శ్రీను పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం మోడి చేసింది ఏమిలేదు



భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ కోసం మోడి చేసింది ఏమి లేదని ఈడి, సిబిఐ, ఐటి దాడులతో తెలంగాణ మత్రులు, ఎంపిలపై దాడులు చేసినా ఒరిగేది ఏమిలేదని మాజి మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బిజెపి మతతత్వ పార్టీ అని దేశంలో మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. మోడి అధికారంలోకి రాకముందు విదేశాల్లో ఉన్న నల్ల డబ్బును తీసుకువచ్చి ప్రజలకు పంచుతానని ఇప్పటికి ఏమి చేయలేదన్నారు. గుజరాత్‌కు సంబందించి 28 మంది విదేశాల్లో లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి ఎగొడితే వారికి ఎటువంటి శిక్షలేదన్నారు. కెసిఆర్‌ను రాష్ట్రంలో గాని, దేశంలోగాని ఎదుర్కొనే దమ్ము ఎవ్వరికీ లేదన్నారు. రాష్ట్రంలో రైతుబందు, ఆసరా పెన్షన్, షాది ముభారక్, దళితబంధు వంటి పలు పథకాలతో రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్నారన్నారు. భారతదేశంలో బిఆర్ఎస్ పార్టీ ద్వారా గట్టి పోటినిస్తారని అటు దేశంలో, ఇట్టు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ముందుంటుందని కెసిఆర్‌కు సాటి, పోటీ ఎవరూలేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో బాజపా పార్టీకి రాష్ట్రంలో, కేంద్రంలో ప్రజలు బుద్దిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి, జిల్లా గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భువనగిరి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,

# బర్నింగ్ ప్లాట్‌ఫార్మ్ నిర్మాణ పనులు ప్రారంభం



భువనగిరి టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని 11వ వార్డు బొమ్మాయిపల్లిలో ఎస్సి కాలనీ స్మశాన వాటిక నందు పట్టణ ప్రగతి నిధులు రూ.15 లక్షలతో బర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ను నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కమీషనర్ బి.నాగిరెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, పట్టణ అద్యక్షులు ఆబోతుల కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యూనియన్ బలోపేతానికి కృషి



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 24:

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోని మన రాష్ట్రం - మన ట్యాగ్‌లైన్‌తో ఏర్పడిన టీయూడబ్ల్యుజే(హెచ్ - 143) యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గుండగోని జయశంకర్‌గౌడ్ కోరారు. గురువారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీయూడబ్ల్యుజే(హెచ్ - 143) సభ్యత్వ నమోదు స్వీకరణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ యూనియన్ సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులకు టీయూడబ్ల్యుజే(హెచ్ - 143) కార్డుతో పాటు రెండు లక్షల విలువు గల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పని చేస్తున్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, వెన్నెమూల రమేష్‌బాబు, కాట్రాజు సైదీశ్వర్, మొగిలి వెంకటరమణ, కాశయ్య, రమావత్ నరేష్, వనమాల కోటి, జువ్విరాజు, బైరెడ్డి రమేష్, నంది బిక్షం, అబ్దుల్లా, కటికర్ల మల్లయ్య, నల్లబోతు వెంకటేశ్వర్లు, పగిడిమర్రి నగేష్, బిక్షపతి, సైదులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం



హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 24:

హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉన్నత పాఠఫశాలకు ఒక గ్రంథాలయం అవసరమన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. గ్రంథాలయాల విజ్ఞాన బాండాగారాలని ఈపుస్తకాలు చదువుకొని ఎంతో ఉన్నత స్థానాన్ని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, గ్రంథాలయ ఇన్‌చార్జ్ నాగేశ్వర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



కేతేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

నర్సరీల నిర్వహణలో పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వనసేవకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో రమేష్ దీన్‌దయాళ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదరులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వనసేవకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో భాగ్యవతి, ఎపీవో సురేందర్, ఈసీ లక్ష్మి, టిఎ సఫియుద్దీన్, నరేష్, సైదులు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు సెన్స్‌ఫెయిర్‌లు ఉపకరిస్తాయి

*నల్లగొండ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త*

విజ్ఞానశాస్త్ర ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో మేథోమథనం జరిగి ఉత్తమ విద్యావంతులుగా తీర్చిదిద్దబడతారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గంధంవారిగూడెంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ గురుకుల విద్యాలయాల్లో విద్యనభ్యసించి ఉత్తమ పౌరులుగా మారే జీవితాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు సాంకేతిక పరంగా విద్యార్థులకు ఈ విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేడు సాంకేతిక యుగంలో జీవిస్తున్నామంటే దీనికంతటికి విజ్ఞానశాస్త్రం ద్వారా మేధావుల మేథోసంపత్తే కారణమన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కళాశాల డైరెక్టర్ శారద, ఆర్‌సీవో అరుణకుమారి, కౌన్సిలర్లు వట్టిపల్లి శ్రీనివాస్, మారగోని భవాని, గణేష్, చిన్నల అలివేలు, జానయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక

*నల్లగొండ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త*



స్థానిక డైట్ కళాశాలలో గత మూడు రోజులుగా సమగ్ర శిక్ష నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి వివిధ కళారూపాలు ప్రదర్శించుటకు 112 మంది బాల బాలికలు హాజరయ్యారని తెలిపారు. వీరిలో నుండి ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే కళా ఉత్సవ్ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో గాయత్రి, హనుమంతు, జానపద నృత్యంలో శిరీష, దినేష్, చిత్రలేఖనం 2డిలో శరణ్య, గణేష్, చిత్రలేఖనం 3డిలో అమల, వంశీ, సోలో డ్రామాలో అశ్విని, నిఖిల్, సంప్రదాయ బొమ్మల తయారీ – ఆటలులో పి. అనిల్, వాయిద్య సంగీతం – జానపదంలో నిఖిత, అఖిల్, గాత్ర సంగీతం – శాస్త్రీయంలో గాయత్రి, కులశేఖర ముకుంద, గాత్ర సంగీతం – జానపదంలో సావిత్రి, చింటులు రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్‌కు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన



*నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక నీలగిరి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి, ఎస్‌ఐలు సైదులు, దీపికలు మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది మంచి విద్యార్థి లక్షణం కాదని, ర్యాగింగ్ చేయడం వలన ఎదుటివారు మానసికంగా చాలా ఇబ్బందులు పడతారన్నారు. ర్యాగింగ్ చేయడం వలన చట్టపరమైన సమస్యలు ఎదుర్కొని ర్యాగింగ్ చేసిన విద్యార్థులు కూడా ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇలాంటి చర్యలకు ఏ విద్యార్థి పాల్పడవద్దన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, క్రిమినల్ కేసులలో ఉన్న విద్యార్థులకు భవిష్యత్‌లో ఉన్నత చదువు విషయంలో, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విషయంలోనూ సమస్యలు తలెత్తి భవిష్యత్ విచ్ఛిన్నమవుతుందన్నారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ర్యాగింగ్ చేసినట్లు కేసు నమోదైతే ఆరు నెలల నుండి మూడేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపర్చుట, భయపెట్టి, భయం కలిగేటట్లు చేయుట, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం వంటి అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్ ఒక విష సంస్కృతి అని, దానికి అందరూ దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అశోక్, మహేందర్, పాల్గొన్నారు.

## విద్యార్థిని చదువుకు సాయమందించిన కస్తూరి ఫౌండేషన్



*చండూరు రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*

గట్టుప్పల్ మండలానికి చెందిన దుంబాల శంకరయ్య కుమార్తె దుంబాల నందిని ఉన్నత చదువులకు కస్తూరి ఫౌండేషన్ ఆర్థిక సహాయాన్ని అందజేసింది. సదరు విద్యార్థిని ఎంసెట్‌లో 36168వ ర్యాంకు సాధించి నల్లగొండ అరబిందో ఫార్మసీ కళాశాలలో సీటు పొందారు. విద్యార్థిని తండ్రి అనారోగ్య సమస్యలతో మంచానికి పరిమితం కావడంతో విద్యార్థిని చదువుకు ఆటంకం ఏర్పడడంతో గుర్రం ప్రదీప్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న శ్రీ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ నందిని ఫీజులకు గాను రూ. 25 వేలు ఫౌండేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి ద్వారా అందజేశారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం



*కేతేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ ఉద్యమకారిణి చెరుకు లక్ష్మి అన్నారు. బొప్పారం గ్రామంలో చంద్ర పుల్లారెడ్డి 38వ వర్ధంతి సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి దుబ్బ మధు అధ్యక్షతన రైతుల సమస్యలు, మహిళల ఆత్మహత్యలపై ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏల్లుట్ల ఉపేందర్ మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాడ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ సునీల్ మాదిగ, దుర్గం సైదులు, ఆరూరి వెంకటేశ్వర్లు, తిరుగుడు రవి, భానుప్రసాద్, దుర్గం నగేష్, అంజన్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

*కేతేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొర్లపహాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎత్తు, బరువు పరీక్షించారు. అదే విధంగా పౌష్టికాహారానికి సంబంధించి తెలియజేశారు. సుమారు 80 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వెంకటేష్, సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

## రైతు మహాసభలను జయప్రదం చేయాలి



*కేతేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*

ఈ నెల 27వ తేదీ నుండి 29 వరకు నల్లగొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతాంగ 2వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకులు రైతులకు పిలుపునిచ్చారు. గురువారం పిఎసిఎస్ సెంటర్‌లో రైతులు, హమాలీలతో కలిసి మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన సమగ్ర ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం కలిపి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చేయాలని, రైతుల రుణాలన్నింటిని ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లూర్దు మారయ్య, చౌడయ్య, కాసాని చంద్రయ్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు



*నాంపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ 55వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఎస్పీ మండల అధ్యక్షుడు పల్లేటి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పుదరి నర్సింహ, పల్లేటి రవి, నాగేంద్రబాబు, నల్లగంటి సిద్దార్ధ, పూలే, పృద్వీరాజ్, రాంబాబు, సైదులు, వంశీ, గండు శ్రీను, పల్లేటి రమేష తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం



*నిడమనూరు, నవంబర్ 24 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అంకతి సత్యం అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుధీర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నందున సదరు పోర్టల్‌ను రద్దు చేయాల న్నారు. రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరిం చాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌ఖు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ముంగి శివమారయ్య. విశ్వనాథుల రమేష్, కుందూరు లక్ష్మారెడ్డి, దుబ్బాక రాంరెడ్డి, కూసుకుంట్ల యాదగిరి, గోవిందరెడ్డి. పోలే రవి, శేషరాజు దాసు, గంగుల శ్రీను పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ నిరసన



*చండూరు రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*

రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ ఏకకాలంలో రుణ మాఫీ చేయాలన్నారు. రైతులు ఎదుర్కొ ంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీలా ్దర్ కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బురకల భిక్షం, సోమ లింగస్వామి, సంఘపు సురేష్, నక్కపోతు సురేష్, పన్నాల లింగయ్య యాదవ్, గండూరి నరసింహ, కారింగుల మల్లేష్, బురకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ధరణి పోర్టల్‌పై మరో ఉద్యమం

*శాలిగౌరారం, నవంబర్ 24 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతుల పాలిట శాపంగా మారిందని టిపిసిసి రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ అన్నారు. గురువారం ధరణి పోర్టల్‌ను రద్దు చేసి రైతులందరికీ వెంటనే ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి నర్సయ్య, నూక సత్తయ్య, అన్నెబోయిన సుధాకర్, బెల్లి వీరభద్రం, జోగు సైదమ్మ శ్రీనివాస్, నోముల జనార్ధన్, అల్లి సైదులు, భూపతి అంజయ్య, నిమ్మల కృష్ణమూర్తి, గూని వెంకటయ్య, బండమీది రమేష్, పెరుమాండ్ల నరేష్, నిమ్మల కృష్ణ, పాకల

# జాతీయ ఉపకార వేతనం... విద్యార్థి ఉన్నత చదువుకు ఊతం

**డిసెంబర్ 18న పరీక్ష**

**ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ. 12 వేలు ఉపకార వేతనం**

**సర్కారు బడిలో చదివే 8వ తరగతి విద్యార్థులకు అవకాశం**

*చిట్యాల రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*

చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆర్థిక స్థోమత సరిగ్గా లేక ఎంతో మంది పేద విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ తరుణంలో ప్రభుత్వం పలు ఉపకార వేతనాలను ప్రతి ఏటా అందిస్తోంది. వీటిని అందిపుచ్చుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్నారు. పరీక్షలో ప్రతిభ కనబర్చే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనాలను(ఎన్ఎంఎంఎస్) అందిస్తుంది. నాలుగు సంవత్సరాల పాటు ఉపకారం అందుకుంటూ ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంది. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున 9వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ పూర్తయ్యే వరకు నాలుగు సంవత్సరాల పాటు ఉపకార వేతనం అందిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఈ పరీక్షకు అర్హులు. ధరఖాస్తుల ప్రక్రియ పూర్తి అయింది. వచ్చే నెల 18న జిల్లా కేంద్రంలో ఈ పరీక్షను నిర్వహించనున్నారు.

**ప్రణాళికతో చదివితేనే విజయం వరిస్తుంది...**

ఇందులో మొత్తం 180 యమార్కులు ఉండగా పరీక్షలో రెండు విభాగాలు ఉంటాయి. మొదటిది(పార్టు-1) మానసిక సామర్థ్య పరీక్ష 90 ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో రీజనింగ్ ఎబిలిటీస్, సంఖ్యాశాస్త్రం, పదాల భిన్న పరీక్ష, నంబర్ అనాలజి, అల్ఫాబెట్ అనాలజి, కోడింగ్ - డీకోడింగ్, లాజికల్ ప్రశ్నలు, వెన్ చిత్రాలు, మిర్రర్ ఇమేజెస్, వాటర్ ఇమేజెస్ తదితర అంశాలలో ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ఏటా సామర్థ్య పరీక్షలో రెండు కొత్త అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. వీటిని విద్యార్థులు బాగా సాధన చేయాలి. రెండవ విభాగం(పార్టు-2)లో ఏడు, ఎనిమిది తరగతుల సిలబస్ నుండి 90 మార్కులకు 90 ప్రశ్నలు ఉంటాయి. గణితం 20 మార్కులు, భౌతిక, రసాయన, జీవశాస్త్రాలకు కలిపి 35 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 35 మార్కులు ఇస్తారు. పరీక్ష ఇంగ్లీష్, తెలుగు భాషల్లో మల్టీపుల్ ఛాయిస్ రూపంలో ఉంటుంది. మండలంలో ఈ ఏడాది ఎక్కువ మంది ఎంపికయ్యే అవకాశం ఉంది.

**నాలుగేళ్లలో మూడుసార్లు చిట్యాలదే మొదటి ర్యాంకు...**

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనానికి నిర్వహించే పరీక్షలో గత నాలుగేళ్లలో మూడుసార్లు మండలానికి చెందిన విద్యార్థులే అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాలో మొదటి ర్యాంకును సాధిస్తూ వస్తున్నారు. జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోత్సాహం...ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్‌ను అందజేసి



ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల ఉన్నత చదువులకు బాసట: చెన్నూరు నర్సింగరావు, ఎఫ్ఎల్ఎన్, మండల నోడల్ అధికారి(సిటిఎల్ 02) ఉపకార వేతనంతో మధ్య తరగతి, పేద కుటుంబాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఇప్పటి నుండి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తప్పక వరిస్తుంది. దీంతో మంచి భవిష్యత్తు ఉంటుంది. గణితం, సామాన్యశాస్త్రం, సాంఘిక శాస్త్రంలోని వివిధ పాఠాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలి. మానసిక సామర్థ్యానికి సంబంధించిన అంశాలను ప్రతి రోజు సాధన చేయాలి. గతంలోని పరీక్ష పేపర్లలో వచ్చిన ప్రశ్నలకు అనుగుణంగా సాధన చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఎన్ఎంఎంఎస్ రాయడం వలన భవిష్యత్తులో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు 10 జిపిఎ సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుంది.

## జర్నలిస్టు యూనియన్ బలోపేతానికి కృషి

*దేవరకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలోని మన రాష్ట్రం మన యూనియన్ ట్యాగ్ లైన్‌తో ఏర్పడిన టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గుండగోని జయశంకర్‌గౌడ్ అన్నారు, గురువారం దేవరకొండ పట్టణంలోని పిపిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సభ్యత్వ స్వీకరణ మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు, యూనియన్ సభ్యత్వం స్వీకరించిన జర్నలిస్టులకు టియుడబ్ల్యూజే(హెచ్ 143) గుర్తింపుకార్డుతో పాటు రెండు లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట, నేరేడుగొమ్ము, మాల్, చింతపల్లి, డిండి మండలాలలో పనిచేసిన వివిధ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సభ్యత్వాలను స్వీకరించాలని వారు కోరారు, టియుడబ్ల్యూజేహెచ్ 143 ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభ డిసెంబర్ లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు,



ఈ కార్య క్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు వెన్నెమల రమేష్ బాబు, జర్నలిస్ట్ యూనియన్‌నాయకులు ఆంజనేయులు, పాష, సుభాష్, నారాయణ, వేణు, రామదాస్, మొయినుద్దీన్, శ్రీను, అంజి, వెంకటేశ్వర్లు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి శుద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

*దేవరకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త*



దేవరకొండలో రూ. 3.30 కోట్లతో చేపడుతున్న ఎస్టీపీ-1 (మురుగు నీటి శుద్ధి చేసే కేంద్రం) నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం దేవరకొండ పట్టణంలో మురుగు నీటిని శుద్ధి చేసే కేంద్రం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు, కొనసాగుతున్న పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు, పనులలో నాణ్యత పాటించాలని సూచించారు. ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ =యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఏఈ రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పోడుభూముల సర్వే నిర్వహించాలి

**-మిర్యాలగూడ ఎంపిపి సరళహన్మంతరెడ్డి**

*మిర్యాలగూడరూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*



ప్రభుత్వం గిరిజనులు సాగుచేస్తున్న అటవీభూములకు పట్టాలిచ్చేందుకు చేపట్టిన పోడుభూముల సర్వే ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. భూముల సర్వేలో భాగంగా మండలంలోని జాలుబావితండాలో నిర్వహించిన గ్రామసభలో మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి అమె మాటాడుతూ 2005 డిసెంబర్ 13కంటే ముందు అటవీభూములను సాగు చేస్తున్న రైతుల వివరాలను వారి దరఖాస్తుల ప్రకారం అన్‌లైన్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన నిమిత్తం మండలంలోని రెవిన్యూ, అటవీ, పంచాయతీ రాజ్‌శాఖల అధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి అయా భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపిఓ వీరారెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ పద్మలాలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బ్యాక్సింగ్ పోటీలో వర్డ్అండ్‌డీడ్ విద్యార్థి ప్రతిభ

*మిర్యాలగూడ క్రైం, నచ్చీవంబర్ 24 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతో పాటు తమకు అభిరుచి ఉన్న అనేక రంగాల్లో రాణించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని, వాటితో పాటు అటపాటలోనూ ప్రత్యేక శ్రద్ద వహించాలని వర్డ్ అండ్ పాఠశాల ప్రిన్సిపాల్ రాగిరెడ్డి నవీన్‌రెడ్డి అన్నారు. ఇటీవల పంజాబ్‌లోని లవ్‌లీ ప్రొపెషనల్ యూనివరిస్టీలో జరిగిన జాతీయ సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలో పాఠశాలకు చెందిన ఏర్పుల కోహిలిహాసన్ బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, పుష్పలతతో పాటు పలువురు ఉపాధ్యాయులు విజేతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృపాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మతీన్, నాగయ్య, రామతారక, పుష్పలత, గాయత్రి, వైవిటి వినోభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ పాయింట్స్‌ను తగ్గించాలి

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*



ప్రభుత్వం విద్య, ఉద్యోగ రంగాల్లో పేర్కొన్న రోస్టర్ పాయింట్లను శారీరక వికలాంగులకు 56నుండి 10లోపుగా మార్చాలని విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ అన్నారు. మిర్యాల గూడ నియోజకవర్గ విహెచ్‌పిఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ తమ హక్కుల సాధనకు ఈనెల 26న వికలాంగుల పోరాట దినోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమశాఖను స్వతంత్ర ప్రతిపత్తితో ఏర్పాటు చేయాలని, దళితబంధు మాదిరిగానే వికలాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు వికలాంగుల పెన్షన్‌ను 6వేలకు పెంచాలన్నారు. ప్రతి జిల్లాలో వికలాంగుల మహిళా వసతి గృహాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఎండి అహ్మదఖాన్, జిల్లా నాయకులు శంకర్, కలీమ్, నాగరాజు, వెంకన్న, సోమయ్య, అక్రమ్‌బాబా, యల్లమ్మ, మంగమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శతదినోత్సవ వేడుకలు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నల్లగొండ జనగణమన కమిటి నార్కట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యజాతీయ గీతాలాపన కార్యక్రమం నేటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శతదినోత్సవ వేడుకలను గురువారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా 75 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులతో కమిటి సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్ధులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ప్రధాన కూడలిలో జాతీయ గీతాలాపన చేశారు. జనగణమన కమిటి నార్కట్‌పల్లి సభ్యులు కన్నెబోయిన నర్సింహ్మా, పసునూరి చంద్రశేఖర్, రాధారపు రమేష్, పల్లెర్ల నాగరాజు, సాదత్ అలీ, అంజిరెడ్డి, కిషోర్, ఎంఈఓ నర్సింహులు, దోసపాటి శ్రీనివాస్, విష్ణుమూర్తి,



రాధారపు భిక్షపతి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎంపిడిఓ యాదగిరి, లింగాల యాదయ్య, కొత్త నర్సింహ్మ యాదవ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, గురుకుల పాఠశాల విద్యార్ధులు, పాఠశాలల విద్యార్ధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. ఇంతటి ఉత్తమమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు కమిటి సభ్యులను అభినందించారు. తమ కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందించిన నాయకులు, గ్రామస్థులకు అందిరికీ కమిటి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని తహాశీల్దార్‌కు వినతి

పెద్దవూర, నవంబర్ 24 ప్రభాతవార్త:

నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని హాలియా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్ తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్‌కు వినతిని అందజేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు పిసిసి పిలుపు మేరకు, మాజీ సీఎల్పీ నేత కుందూరు జనారెడ్డి గారి ఆదేశాల మేరకు తహాశీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ధరణి పోర్టల్, రైతులకు రుణమాఫీ అమలు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, రైతు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, విద్యార్ధి సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్ద



సంఖ్యలో ఈ ధర్నాలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. వినతి అందజేసిన వారిలో హాలియా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరిగౌడ్, నియోజకవర్గ కన్వీనర్ పగడాల నాగరాజుయాదవ్, వూర వెంకన్న, కోట అంజి, రమావత్ చీనా నాయక్, కోట నాగిరెడ్డి, మోహన్‌నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంతంగిలో 'దివీస్' అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు

చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పంతంగి సర్పంచు బాతరాజు సత్యం అన్నారు. లింగోజిగూడెంలోని దివీస్ యాజమాన్యం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో రూ.17.40 లక్షలతో నిర్మించతలపెట్టిన రెండు అదనపు తరగతుల మొదటి అంతస్తు నిర్మాణ పనులను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం గ్రామాభివృద్ధి కోసం సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, ఓవర్ హెడ్ ట్యాంకు, ప్లాంటేషన్, మియావాకి ప్లాంటేషన్ తదితరకు అధిక నిధులు కేటాయించారని, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్ధుల పక్షాన పరిశ్రమ యాజమాన్యంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్ధులకు దివీస్ యాజమాన్యం సమకూర్చిన నోటు పుస్తకాలు, బ్యాగులు తదితరాలను ఆయన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు బోయ లింగస్వామి, వార్డు సభ్యులు వేణు, లింగస్వామి, కల్పన, నాగరాణి, విద్యా కమిటీ చైర్మన్ రొడ్డ భగత్, గ్రామస్తులు బోయ సంజీవ, మాజీ ఉప సర్పంచు బోయ అంబేద్కర్, హెచ్‌ఎం ఎస్.సంధ్యారాణి, ఐ.శ్రీనివాస్, కె.జానకి, గీతారాణి, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.



## ధరణి పోర్టర్‌ను వెంటనే రద్దు చేయాలి

### కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

తెలంగాణలో ధరణి పోర్టర్‌ను వెంటనే రద్దు చేయాలని, పోడూ భుమల సమస్యలను పరిష్కరించి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగు కోసం తీసుకున్న పంట రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలన్నారు. రైతులు పండించిన పంటలను వేగవంతంగా కొనుగోళ్లు చేస్తూ వారికి కాంటాలు అయిన వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. రైతు సమస్యలపై తహాశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, తిగుళ్ల చంర్దయ్య, బండి యాదగిరి, లందగిరి బీమయ్య, మల్కాపురం నర్సింహా, బోయ దేవేందర్, దొనకొండ కృష్ణ, దోర్నాల శ్రీనివాస్, మునుకుంట్ల రాజు, బండారు ప్రభాకర్‌రెడ్డి, శ్రీను నాయక్, ఎర్ర పెంటయ్య, నీలు నాయక్, యాదయ్య, చంద్రయ్య, శ్రీనివాస్, మహేష్, రాజు, గోపాల్, జంగయ్య, బుచ్చయ్య, బావనారుషి, మేకల రాజు, లగ్గోని వెంకటేశం, శంకరయ్య, రమేస్, నర్సింహా తదితరులున్నారు




సత్యనారాయణ, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, తదితరులున్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన అధికారులు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని సర్వేల్, కంకణాలగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అధికారులు గురువారం సందర్శించి పరిశీలించారు. విద్యార్ధులకు సమకూర్చిన ఆహారం, పౌష్టికత తదితర అంశాలను తెలుసుకున్నారు. డా॥లక్ష్మయ్య, ఎడి



## గట్టుకు పోటెత్తిన భక్తజనం

### భక్తి శ్రద్ధలతో లక్ష పుష్పార్చన

నార్కట్‌పల్లి, 24 నవంబర్ ప్రభాతవార్త



అమావాస్య సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెలా నిర్వహించే అమావాస్య జాతర సందర్భంగా నిర్వహించే లక్ష పుష్పార్చనను ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకత్వంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. కార్తీక అమావాస్య కావడంతో లక్షల సంఖ్యలో భక్తులు జనసంద్రాన్ని తలపించారు. ఆలయ కమిటి సభ్యులు , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శివనామస్మరణతో చెర్వుగట్టు మారుమ్రోగింది.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌కు చెందిన కల్లూరి అనుదీపికకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.4 లక్షల చెక్కును గురువారం వారికి అందజేశారు. ఈ సందర్భంగా తమకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, పట్టణ అద్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడి ,డ కల్లూరి వెంకటేశం, చెరుకు వెంకటేశం, స్వామి తదితరులున్నారు.

## హమీద్ మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 24 ప్రభాతవార్త



హమీద్ మరణం సిపిఐ ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలో హమీద్ మృతదేహంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా నాట్యమండలి కార్యదర్శి కురుమిద్దె శ్రీనివాస్, నాయకులు బచ్చునగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలేవేరు అంజయ్య, ముత్యాల అంజయ్య, రాంరెడ్డి, గాలయ్య, వీరమల్ల యాదయ్య, ఉద్దీన్షురేషి, మల్లారెడ్డి, యాదగిరి, బాలరాజు తదితరులున్నారు. అదే విధంగా హమీద్ మృతి పట్ల ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, పల్లె గోపాల్‌రెడ్డిలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో పల్లె సీతారాంరెడ్డి, భిక్షపతి, చంద్రశేఖర్, శ్రీకాంత్, నవీన్, జంగయ్య, ముత్యాలు, రాములు, నర్సింహా తదితరులున్నారు.

## కొనసాగుతున్న నిత్య అన్నదానం

**చౌటుప్పల్, నవంబర్ 24 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం తంగడపల్లికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ ఉబ్బు వరమ్మ వెంకటయ్య దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, రిక్కల సుధాకర్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కాసర్ల మంజుల, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, ఉష్కాగుల నాగరాజు, మొగుదాల రమేష్‌గౌడ్, జెల్లా మురళి, గంట నాగరాజు, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, అనిల్ తదిరులున్నారు. అదే విధంగా శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు ఏర్పాటు చేసిన అన న్నదాన కార్యక్రమం బుధవారం 13వ రోజుకు చేరింది. ఈ



సందర్భంగా చెరుకు అశోక్‌గౌడ్-సంతోష దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార క్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహా, మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, చొప్పోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

## నైజాం విముక్తి స్వాతంత్ర అమృతోత్సవాలు

**భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :**

భువనగిరి పట్టణంలోని శ్రీసాయి కన్వెన్షన్ హాల్‌లో నైజాం విముక్తి స్వాతంత్ర అమృతోత్సవాల్లో భాగంగా గురువారం యువ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అఖిల భారత ప్రచార ప్రముఖ్ సుదీర్ అంబేకర్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర కోసం అనేక మంది బలయ్యారని దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం రాలేదని ఈ ప్రాంతం అంతాకూడా నైజాం దొరల చేతిలో ఉందని ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్‌లో కలుపుతానని భారతదేశంతో సంబందంలేదని చెప్పి అనేక ఆకృత్యాలకు పాల్పడ్డాడని, హిందువులపై, దేవాలయాలపై దాడులు నిర్వహించి మహిళలపై అత్యాచారాలు చేయించాడని, మన సంస్కృతిపై అనేక దాడులు చేయించాడని అరాచకమైన పన్నులు విదించేవాడని వారికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి తమ ప్రాణాలు బలిదానం చేశారన్నారు. వారిని ప్రేరణగా తీసుకుని మనకోసం కాకుండా దేశం కోసం కూడా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ



సామాజిక సామరస్యత సంస్కృతిని పాటిస్తున్నారని, ఇవాల దేశంలోని ప్రజలకు అసలైన చరిత్రను ప్రతీ ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరీపై ఉందన్నారు. ప్రపంచంలో మనదేశం వెలిగిపోతుందని దానికి మనందరం బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొట్టు కృష్ణయ్య, జిల్లా సంచాలక్ బాదం ప్రకాష్, గుండ్ల నాగరాజు, రచ్చ సురేష్, మల్లికార్జునచారి, బొక్క మాదవరెడ్డి, బూర నర్సయ్య గౌడ్, జిట్ట బాలకృష్ణరెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, సుదగాని హరిశంకర్‌గౌడ్, దాసరి మల్లేశం, మణికంఠ, తాడెం పాండు, చందు, భరత్, సంతోష్, సుదగాని అంజనేయులు, శివకుమార్, బేతి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

**మోటకొండూర్, నవంబర్ 24 ప్రభాతవార్త :**

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య పిలుపుమేరకు మండల కేంద్రంలోని తబ్‌రిజిస్ట్రార్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేశ్ యాదవ్ ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తుశుద్ధి లేదని, రైతుల విషయాల్లో మోసపూరిత వాగ్దానాలు చేశారన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కెసిఆర్ ఎక్కడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. వడ్లు కొనుగోలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో లోపాలు తీసేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బుగ్గ శ్రీశైలం, ఎక్స్ ఎంపిటిసి గీస వెంకటేశ్వర్లు, రేగు చంద్రశేఖర్, వెంకట్‌మల్లేశ్ యాదవ్, జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, రేగు రమేష్, గణేష్, యాదయ్య, ప్రదీప్, గంజి గణేష్, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో పర్యటించి వార్డుల సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా అన్ని వార్డుల్లో రూ.6 కోట్ల 32 లక్షలతో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో మౌళిక వసతులు కల్పించడానికి అధిక నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీల్లో అభివృద్ధితో పాటు పోచంపల్లి మున్సిపాలిటిలోని అన్ని వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, మున్సిపల్ కమీషనర్ బాస్కర్‌రెడ్డి, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, కౌన్సిలరు్లు దారెడ్డి మంజూల, కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మదు, సామల మల్లారెడ్డి, బోగ బానుమతి, మోటె రజిత, కుడికాల అఖిల, దేవరాయ కుమార్, కోఆప్షన్ సభ్యులు జెల్ది నర్సింహా, సయ్యద్ నుస్రత్ సుల్తాన, సయ్యద్ అజహార్, ఈఈ సత్యనారాయణ, డిప్యూటి ఈఈ మనోహర, ఏఈఈ కొండల్‌రావు, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన కూసుకుంట్ల

**భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :**

మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఎన్నికైన తదుపరి గురువారం కలెక్టర్ పమేలా సత్పతిని చాంబార్‌లో కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కతో వారిని స్వాగతించారు. అలాగే జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డిని కలువగా పూలమొక్కలు బహుకరించారు.



## ప్రత్యేక సదరం క్యాంపు ఏర్పాటు చేసి దివ్యాంగులకు సర్టిఫికెట్ ఇవ్వాలి

**చిట్యాల, నవంబర్ 24 ప్రభాతవార్త**



2010 సంవత్సరంలో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సదరం క్యాంపులో అక్కడ డాక్టర్లు పరిశీలించి పర్సంటేజి సర్టిఫికెట్ ఇవ్వకుండా జీరో సర్టిఫికెట్ ఇవ్వడం వలన ఆన్‌లైన్‌లో వారి పేర్లు నమోదు చేశారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక మంది నేటికీ తిరిగి దివ్యాంగుల సర్టిఫికెట్ పొందలేకపోయారు. నేడు పూర్తిగా దివ్యాంగులుగా ఏర్పడి సర్టిఫికెట్ కోసం మళ్లీ వివిధ దఫాలుగా సదరం క్యాంపుకు వెళ్తే దివ్యాంగుల పేర్లు అప్పట్లో ఆన్‌లైన్‌లో నమోదు కావడం వలన తిరిగి మళ్లీ సదరం క్యాంపు ఆన్‌లైన్‌లో వారి పేర్లు ఓపెన్ కాకపోవడం తిరిగి సదరం క్యాంపు పర్సంటేజి సర్టిఫికెట్ పొందలేక దివ్యాంగుల పెన్షన్ పొందలేక తీవ్ర అన్యాయం జరుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పర్సంటేజి నమోదు చేయకుండా జీరో సర్టిఫికెట్ ఇచ్చి ఆన్‌లైన్ చేసి నష్టపోయిన దివ్యాంగులందరికీ ప్రత్యేక సదరం క్యాంపు ఏర్పాటు చేసి ఆ క్యాంపులో వాళ్లను పరిశీలించి దివ్యాంగుల సర్టిఫికెట్ ఇప్పించి వారిని ఆదుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులు వృత్తినిబద్ధతతో పనిచేయాలి

**గుండాల, నవంబర్ 24 ప్రభాతవార్త :**



జర్నలిస్టులు వృత్తినిబద్ధతతో పనిచేసి ప్రజల ఆదాభిమానాలు చురగొనాలని మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఐజెయు జిల్లా కమిటీలో నూతనంగా ఎన్నికైన పురుగుల మల్లేశం, మలిపెద్ది ప్రభాకర్‌రెడ్డి, దాసగాని చంద్రయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పాత్రికేయులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరి గౌడ్, ఏలూరి రాంరెడ్డి, సుదగాని రాంచంద్రయ్య, ఊట్ల బిక్షం, రాపోలు అశోక్, గూడ మదుసూదన్‌తోపాటు పాత్రికేయులు సిరిపురం దశరథ, దాసగాని చంద్రయ్య, ఆవుల సురేందర్, పురుగుల మల్లయ్య, గోపాల్‌దాస్ స్వామి, ఆవుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఉద్యోగుల మహాధర్నాలో పాల్గొన్న బిసి సంఘ నాయకులు



**భువనగిరి టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :**

బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌లు, పార్లమెంట్‌లో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసి జనగణన జరపాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆద్వర్యంలో డిల్లీలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పలువురు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి, డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్, సెక్రెటరీ బాల్‌నర్సింహా, గుండెగోని శ్రీధర్, మొగిలి వెంకటేశ్, గెండెగోని జంగయ్య, ఆర్.శ్రీనివాస్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగపల్లి రోడ్డుపై అండర్‌పాస్ నిర్మించాలి

*భువనగిరి టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :*

జాతీయ రహదారి 163 వంగపల్లి వద్ద మోటకొండూర్ వెళ్లే రోడ్డుపై వెహికిల్ అండర్‌పాస్ నిర్మించాలని అఖిలపక్ష ఐక్య కార్యాచరణ సమితి నాయకులు పీసరి తిరుమల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో మోటకొండూర్ వెళ్లే దారిలో గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించి ఆయా గ్రామాలకు వెల్లే ప్రజలకు సౌకర్యం కలి ్పంచాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, నాయకులు వంగపల్లి మహేందర్, మాజి ఉపసర్పంచ్ బొట్ల నర్సింహ, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, ఎగ్గిడి వెంకటేశ్, బొట్ల శ్రీనివాస్, వంగపల్లి ఉప్పలయ్య, భూమండ్ల శ్రీనివాస్, వంగపల్లి నర్సింహ, భరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను ఏకకాలంలో రద్దు చేయాలి

*మోత్కూర్, నవంబర్ 24 ప్రభాతవార్త :*

ధరణి పోర్టల్‌ను రద్దు చేసి ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫి చేయాలని తెలంగాణ పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. పిసిసి అదేశాల మేరకు మండల పట్టణ కాంగ్రెస్ ఆద్వర్యంలో కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని, రైతుబీమ, రైతుబంధు, అర్హులైనవారికి లబ్దిచేకూర్చాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ జి.లక్ష్మినర్సింహరెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, రాచకొండ బాల్‌రాజు గౌడ్, మలిపెద్ది మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపోతుల వెంకన్న, పురుగుల




నర్సింహ, పల్లెర్ల బాస్కర్, కారుపోతుల శ్రీను, ఎర్రబెల్లి యాదయ్య, అన్నెపు నర్సింహ, బట్టు మొగులయ్య, పిచ్చిరెడ్డి, భూపాల్, రవి, బుర్ర యాదయ్య, లచ్చయ్య, నర్సయ్య, యాదయ్య, పల్లె బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నిరసన కార్యక్రమం

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త :*

రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వంపై రైతుల సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పట్టణ, మండల శాఖ ఆద్వర్యంలో గురువారం పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు పాక మల్లేశ్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు రూ.లక్ష రుణమాఫి ఏకకాలంలో చేయాలని, భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ రద్దు చేయాలని, రైతుబంధు, రైతుబీమా సక్రమంగా అమలు చేయాలని, కౌలురైతు చట్టం అమలు చేయాలని, పోడుభూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని, టిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు గునిగంటి వెంకటేశం, మాజి జిల్లా కిసాన్‌సెల్ అద్యక్షులు మర్రి నర్సింహరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గునిగంటి వెంకటేశం, వెంకటేశం, కుమార్, మోటె మహేష్, బండారు ప్రకాష్‌రెడ్డి, రావుల అనీల్, శశిరేఖ, బోగ బానుమతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వాణిజ్య, లాభదాయక పంటలు వేయాలి

*భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త :*

రైతులు వాణిజ్య, లాభసాటి పంటలను వేసి ఆర్దికంగా ఎదగాలని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ భువనగిరి డివిజన్ స్థాయి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంటలే కాకుండా ఇతర కూరగాయలు, వాణిజ్య పంటలను వేసి ఆర్దికంగా ఎదగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలందరికీ తెలియజేసి ప్రజల్లోకి పథకాలు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. భువనగిరి డివిజన్ స్థాయి నూతన కమిటీని ప్రమాణస్వీకారం చేశారు. కమిటి చైర్మన్‌గా కందాల సుధాకర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, ఎంపిపి వెల్మల వెంకటస్వామి, బీబీనగర్ ఎంపిపి ఎరుకల సుధాకర్‌గౌడ్, భువనగిరి జెడ్పిటిసి బీరుమల్లయ్య, కోట పుష్పలత మల్లారెడ్డి, వ్యవసాయ శాఖ కమీషనర్ గోరంటి శ్రీనివాస్, చౌటుప్పల్ ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, వడ్ల రాజేందర్, భూపాల్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాద, అంజనీదేవి, పావని, యజాజ్ అలీఖాన్ తదిరతులు పాల్గొన్నారు.



## పురుశోత్తంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

*అడ్డగూడూర్, నవంబర్ 24 ప్రభాతవార్త :*

మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన కందాల పురుశోత్తంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం బొడ్డుగూడెం గ్రామంలో పురుశోత్తంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొన్ని కారణాల వల్ల అంత్యక్రియలకు హాజరుకాలేక పోయానని తెలిపారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అండెం సంజీవరెడ్డి, లక్ష్మిదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, కంచనపల్లి సర్పంచ్ కుకునూరి జ్యోతి విష్ణువర్ధన్‌రెడ్డి, బొడ్డుగూడెం గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నర్సిరెడ్డి, సురేష్, రవీందర్‌రావు, అబ్బులు, పరుశరాములు, వీరయ్య, సుధాకర్, నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్‌రెడ్డి, శ్రీకాంత్, షకీల్, మహేష్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## పోత్తంశెట్టిని పరామర్శించిన కోమటిరెడ్డి

*భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :*




ఇటీవల మాజి మార్కెట్ కమిటి చైర్మన్ పోత్తంశెట్టి చక్రపాణి మృతిచెందగా గురువారం ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అతని కుటుంబాన్ని సందర్శించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్రపాణి పార్టీకి ఇచేసిన సేవలు అనివర్వచనీయమని అన్నారు. ఈ సందర్భంగా అతని కుమారుడు కౌన్సిలర్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లును, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, బర్రె నరేష్, మంగ ప్రవీణ్‌కుమార్, వడిచర్ల శరత్ యాదవ్, పాదం సంతోష్, భుక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల పాదయాత్రలో అతహార్

*భువనగిరి టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :*



ప్రజా సమస్యలు తెలసుకోవడానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్తాన పాదయాత్ర జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో కొనసాగుతుంది. వైఎస్ షర్మిల పిలుపు మేరకు యాదాద్రి జిల్లా అధ్యక్షులు అతహార్ తన అనుచరులతో కలిసి పాదయాత్రలో పాల్గొని పార్టీ స్థితిగతులను వివరించారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై అతహార్ చేస్తున్న పోరాటాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశ్ గౌడ్, మైనార్టీ సెల్ అద్యక్షులు షకీల్, ఎస్సిసెల్ అధ్యక్షులు కరకాల రమేష్, పట్టణ అద్యక్షులు సాయినివాస్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, వాహెద్, రాఖేష్, వాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*భువనగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం శివారు ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ముత్యాలమ్మ గ్రామానికి చెందిన సోమ వంశి తన స్నేహితులతో కలిసి మోటర్‌సైకిల్‌పై హైదరాబాద్ నుండి యాదగిరిగుట్టకు బయలుదేరగా మార్గమద్యలో అనంతారం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద సోమ వంశి అతివేతంగా లారీని వెనుకనుండి డీకొట్టాడు. ఈ ప్రమాదంలో వంశికి, అతని స్నేహితునికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వంశి మృతిచెందాడు. బందువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై ఎస్.రాఘవేందర్ గౌడ్ తెలిపారు

## పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గురువారం చెరువు కట్టపక్కన పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది యుక్తాముఖంగా రైడ్ చేసి పేకాట ఆడుతున్న నందిగామ రాములు, కస్తాల శంకర్, తుమ్మకోట మట్టయ్యలను పట్టుకొగా షేక్ సైదా అనే వ్యక్తి పరా రయ్యాడు. పట్టుకున్న వారి నుండి రూ.1600లనగదు, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు పరచనైనదని ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## కొత్తగా తీసుకొచ్చిన భూరికార్డులను సవరించాలి

### రమావత్ కృష్ణనాయక్, చంద్రశేఖర్

*తిరుమలగిరి సాగర్, నవంబరు 24, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూరికార్డులను సవరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణనాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకుల ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ భూరికార్డులను నిర్వహించే బాధ్యత విదేశీ కంపెనీలకు అప్పజెప్పడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నటువంటి ధరణి వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలునాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, యూత్ అధ్యక్షులు అనుముల అంజి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బద్రినాయక్, బిక్కునాయక్, శౌరీనాయక్, శ్రీధర్‌రెడ్డి, మంగయ్య, హచ్చునాయక్, పాండునాయక్, రాజునాయక్, పాండు, బాలునాయక్, నాగనాయక్, శ్రీరామ్, గురువయ్య, భాష్యా, సోమరాజు, దేవుసింగ్, రతన్, సర్దార్ తదితరులు ఉన్నారు.



## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*హుజూర్‌నగర్ నవంబర్ 24 ప్రభాతవార్త*

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పట్టణ, మండల కాంగ్రెస్ పారీ ్ట ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత ్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసిల్దార్ వజ్రాల జయశ్రీకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌లు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపిస్తుందని, ఎన్నికలలో ఇచ్చినటువంటి రైతు లక్ష రుణమాఫీ ఇంత వరకు అమలు చేయలేదని, ధరణి పేరుతో ప్రభుత్వం చేపట్టిన రెవిన్యూ సంస్కరణలు లాభం కంటే రైతులకు ఎక్కువ సమస్యలు తెచ్చిపెట్టిందన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేసు ్తందన్నారు. వెంటనే టిఆర్ఎస్ ప్రభుత ్వం రైతు సమస్యలను పరిష్కరించాలని, లేని ఎడల కాంగ్రెస్ పార్టీ రైతుల తరపున పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. నిజాముద్దీన్, దొంగరి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, అజీజ్‌పాషా, గిరిబాబు, చక్కెర వీరారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, పులిచింతల అంజిరెడ్డి, దొంతిరెడ్డి సంజీవరెడ్డి, ఎడవెల్లి వీరబాబు, బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.



## ధరణి పోర్టల్ ఎత్తివేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం ధరణి పోర్టల్ తీసుకు వచ్చి వేలాదిమంది రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్‌కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు పిసిసి రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంరైతులకు ఒరగబెట్టిందని శూన్యమని, పూర్తిగా రైతులకు రుణమాఫీ చేయకుండా వడ్డీ మాత్రమే చెల్లిస్తు ప్రతి ఏటా 26 శాతం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం రైతు బంధు పేరుతో రైతులను మోసం చేస్తూ పూర్తి రుణమాఫీ చేయ కుండా కేవలం రైతుబంధు మాత్రమే చెల్లిస్తూ రా ష్ట్రా ్టన్ని దోచుకుతింటున్నారన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయలేని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలన్నారు. ధరణి పోర్టల్ పేరుతో అసైన్‌మెంట్ లావడి పోరంబోకుభూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మాలని చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో దొంగలకు కాపు కాస్తూ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నారన్నారు. 8 ఏళ్లకాలం అవుతున్నా డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తాను స్వయంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయిస్తానని చెప్పి 3 సంవత్సరాలు పూర్తి గావస్తునా ్న ఆ ప్రాజెక్ట్‌పై అలనా పాలనా లేదన్నారు. అ దేవిధంగా కిష్టరాయినిపల్లి, చర్లగూడెం, గొట్టిముక్కల తదితర గ్రామాల వద్ద భూములు కోల్పోతున్న భూ నిర్వాసి త రైతులకు ఆర్అండ్ ఆర్ పా ్యకేజీలు ప్రభుత ్వం అందించలేకపోయిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే ధర ణి పోర్టల్ మూసివేసి పాత పద్దతి ద్వారానే రెవిన్యూ విదానం కొనసాగించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి యాచారపు యాద గిరి గౌడ్, అంగిరేకుల గోవర్ధన్, ఎ.వెంకటయ్యగౌడ్, మాజీ జడ్‌పిటిసి హరినాయక్, మాజీ ఎంపిపి రవినాయక్, నాగభూషణం, కె.శ్రీనివాస్, ఆర్.నగేష్, కాయితి జితేందర్‌రెడ్డి, జి.నర్సిరెడ్డి, డి.శ్రీనివాస్‌యాదవ్, ఎండి.ఖలీల్, సుధాకర్‌రెడ్డి, ఎ.నర్సింహ, కె.రాంసింగ్‌నాయక్, డి.వెంకటనర్సింహారెడ్డి, నేరటి వెంకటయ్య, ఎండి.జహంగీర్, సక్రునాయక్ తదితరులు పాల్గొనా ్నరు.




## బేటి బచావో బేటి పడావోపై విద్యార్థులకు అవగాహన సదస్సు

*చింతపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

నేటి సమాజంలోని ప్రతి ఇంటి ఆడపిల్లను బతికించి చదివించాలని ఐసిడిఎస్ అధికారిణి లావణ్యకుమారి, ఎంపిపి కొండూరు భవానిలు అన్నారు. గురువారం మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ జడ్‌పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బేటి బచావో బేటి పడావోపై కార్యక్రమానికి ముఖ ్య అతిధిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, బాలికలు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన మహిళలకు అన్ని రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నాయన్నారు. ప్రతి నిరుపేద విద్యార్తిని విద్యార్తులు విద్య కోసం, బాలికల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కస్తూరి బా మోడల్ పాఠశాల, కేంద్రీయ పాఠశాలలో నిరుపేద విదా ్యర్థులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ లాంటి వాటిపై షీ టీంకు సమాచారం అంది ంచవచ్చని వారు పేర్కొన్నారు. ప్రతి నిరుపేద విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన ఉన్నత విద్యను అందుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సర్పంచ్ కొండూరు శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా అద్యక్షుడు పాండురంగారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అయ్యప్ప దేవాలయంలో మహాపడిపూజ

*భువనగిరి టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త :*



పట్టణంలోని శబరీనగర్ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ప్రభుత్వ న్యాయవాధి వంగేటి విజయబాస్కర్‌రెడ్డి, పొద్దుటూరి రాజలింగం, కొత్త అనీల్ ఆద్వర్యంలో స్వామివారికి మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పదునెట్టాంబరి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సా ్వములకు అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బెలిదె వెంకన్న, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, గురుస్వామి చీకటిమల్ల రాములు, దిడ్డి సత్యం, తన్నీరు శ్రీనివాస్, మంచాల ప్రభాకర్, ఉపేష్ చారిలు ప్రధాన పూజారి నరేందర్ శర్మ ఆద్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

## ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా నిర్వహించాలి



*మఠంపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

ఈ నెల 26, 27 తేదీలలో ఓటర్ జాబితా సవరణ జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ సాయగౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పోలింగ్‌స్టేషన్ ్ బూత్ స్థాయి అధికారులకు, సూపర్‌వైజర్‌లకు ఆయన అవగాహన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 26, 27, జనవరి 3, 4 తేదీలలో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, 1.1.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హకు ్క కల్పించుటకై ఫారం 6, మరణించిన, వివాహం జరిగిన, ఇక్కడ నుండి వలసపోయిన వారి వివరాలను ఫాం 7 ద్వారా అభ్యంతరాలు తెలియజేయాలని, నిర్ణీత గడువులోపల చిరునామా సవరణ కొరకు ఫాం 8 దరఖాస్తులను స్వీకరించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రెవినూ ్య అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి వారి గరుడ వాహనసేవను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తం తు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొ ండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆం జ నేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**చింతలపాలెం నవంబర్ 24 ప్రభాతవార్త**

రైతులు ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా స్పందించాలని మండల కాంగ్రెస్ నాయకులు నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సూచన మేరకునల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు రైతులపట్ల అవలంబిస్తున్న తీరును ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందికరంగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, ఎన్నికలలో ఇచ్చిన రుణమాఫీని అమలు చేయాలని, అదేవిధంగా రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించడం లేదన్నారు. భూ హక్కులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, పోడు భూముల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ



నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లకావత్ సైదులు, లక్ష్మారెడ్డి, జానిమియా, నరేందర్‌రెడ్డి, రవీందర్, గురవయ్య, వెంకయ్య, వెంకటరెడ్డి, సామ్యా, శంకరాచారి, సురేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కృషి

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త**

పేద వారికి ప్రభుత్వం విద్య దూరం కాకుండా చేసేందుకు ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను వినియోగించుకోవడంతో పాటు పాఠశాలల మౌలిక వసతుల కొరకు కస్తూరి ఫౌండేషన్‌లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుంటాయని ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్యయాదవ్, మెండె వెంకట్‌యాదవ్‌లు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ఉట్లపల్లి, అలగడప, అన్నారం పాఠశాలలోని 350మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ సహకారంతో విద్యార్థులకు జాతీయ నాయకుల చిత్రపటాలు, అట వస్తువులు, మైక్‌సెట్‌తో పాటు ఉపాధ్యాయులకు నూలు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పేద వారు విద్యకు దూరమైనప్పుడు విద్యే పేద వారికి చెంతకు చేరాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూరి ఫౌండేషన్ గత అరేళ్లుగా రాష్ట్రంలోని ఎన్నో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు విద్యాభివృద్ది తదితర కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదే విధంగా ప్రాథమిక విద్యకు పూనాది అయిన పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలైన అంగన్‌వాడీ విద్యపై దృష్టి సారించామని, బాలికల విద్యను ప్రోత్సహించేందుకు వారికి శానిటరీ, నాపికన్స్, జూట్ బ్యాగులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వీరనారాయణ, మహేష్, నవీన్, అర్‌కె నవీన్, జహంగీర్, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రప్రసాద్, మూడ్ తిరుపతి, మాలి సైదులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమణాచారి, లక్ష్మి, వినోద




## రైతు వ్యతిరేక ప్రభుత్వం పోరాటం చేయాలి

**త్రిపురారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రభుత్వ రైతు విధానాలను ఎండగడుతూ టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ అమలు చేయకపోవడంతో పాటు పోడుభూములకు పట్టాలు ఇవ్వడం లేదని, ధరణిపోర్టల్ ద్వారా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని, వాటి అన్నింటిపై పార్టీ తరుపున దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు అయన తెలిపారు. మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కెసి ప్రమీలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గట్టు యాదగిరి, కో-అప్షన్ సభ్యులు షేక్ హుసేన్, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల శ్రీనుతో పాటు పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు



## ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**మునుగోడు, నవంబర్ 24 ప్రభాతవార్త**

ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభ ఈ నెల 27 నుండి 29 వరకు యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు మండలంలో పోస్టర్లు, కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాయడానికి ప్రయత్నం చేస్తుందని, 44 కార్మిక చట్టాలను కుదిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసి, బిఎస్‌ఎన్‌ఎల్, రైల్వే, బొగ్గుగని, వివిధ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా అమ్ముతుందన్నారు. మహాసబల్లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలన్నారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ సభలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షుడు బెల్లం శివయ్య, దుబ్బ వెంకన్న, ఈద యాదయ్య, దొమ్మాటి గిరి, భీమనపల్లి స్వామి, మేకల కృష్ణయ్య, దొమ్మాటి వెంకన్న, మద్ది అంజయ్య, కేశగోని మల్లేష్, చిరంజీవి, బోయపర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ పోరాటం

**త్రిపురారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

విద్యాభివృద్ధితో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై యుటిఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు సామా సైదులు అన్నారు. ఈనెల 27న మిర్యాలగూడలో జరిగే సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ చెన్నాయిపాలెంలో గోడపత్రిను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న, ఉపాధ్యాయులు మక్కానాయక్, దశరథ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం పట్ల తగు జాగ్రతలు వహించాలి



**చింతలపాలెం నవంబర్ 24 ప్రభాతవార్త**

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు వహించాలని జువారీ పరిశ్రమ వైద్యురాలు రమ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరి శుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో కృష్ణయ్య, మేళ్లచెరువు సుపీరియర్ రాజ్‌కుమార్, ఆశా కార్యకర్తలు ఏఎన్‌ఎంలుతదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి: సిఐటియు



**త్రిపురారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాటం చేసేందుకు వారిని సంఘటితం చేసే చర్యల్లో భాగంగా ఈనెల 27న జరిగే తెలంగాణ రైతు సంఘం 2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మినారాయణ అన్నారు. గురువారం మండలకేంద్రంలో బహిరంగ పోస్టర్‌ను కెవిపిఎస్ జిల్లా నాయకులు దైద శ్రీనివాస్, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్యలతో కలిసి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు దైద జానకమ్మ, వెంకన్న, జానీ తదితరులు పాల్గొన్నారు.



## పోడుభూములపై గ్రామసభ

**త్రిపురారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

అటవీభూములను గత కొన్నేళ్లుగా సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలిచ్చేందుకు ప్రభుత్వం చేపట్టిన పోడుభూముల సర్వేలో భాగంగా మండలంలోని రాగడప గ్రామంలో గురువారం సర్పంచ్ రేవూరి వెన్నెల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అలివేలుమంగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవిన్యూ, అటవీ, పంచాయతీరాజ్‌శాఖల అధ్వర్యంలో పోడుభూముల క్షేత్రస్థాయి సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, తహశీల్దార్ కెసి ప్రమీల, ఎంపిఓ దూపాటి బిక్షంరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమాల బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పోశబోయిన సైదులుయాదవ్, జయరాంనాయక్, మాద ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా అధార్ నమోదు

**త్రిపురారం, నవంబర్ 24 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పలు రాయితీలు, ప్రోత్సహకాలు పొందేందుకు అదార్ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని ఎంఇఓ బాలాజీనాయక్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాటాల్డుతూ స్థానిక మండల వనరుల

# టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీ

*మునుగోడు, నవంబర్ 24 (ప్రభాతవార్త)*

టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెరిక నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా సోమగాని సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఈసారపు యాదయ్య, కస్తూరి కవిత, కోశాధికారిగా బిక్కుమళ్ల రాములు, వివిధ కమిటీల కన్వీనర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలని, పెండింగ్ డిఎలను వెంటనే చేపట్టాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింపజేయాలని, మహాత్మ జ్యోతిరావ్‌పూలే రెసిడెన్షియల్ పాఠశాలల సమయాన్ని మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బదుగు అరుణ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో గేర నర్సింహ, పాల్వాయి అంజిరెడ్డి, గోర ఒట్ల సుధాకర్, పిట్టల నాగరాజు, దాసోజు బ్రహ్మాచారి, సోమా వెంకటరెడ్డి, గోర ఒట్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ నాయకుల ధర్నా

*రామన్నపేట, నవంబరు24 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.పి.సి.సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, ఎం.పి.టీ.సి వేమవరం సుధీర్‌బాబులు మాట్లాడుతూ రైతులు ఎన్నో సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని, ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, రైతు భీమా, రైతు రుణమాఫీని అమలు చేయాలన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతు పండించిన పంటలను వేగవంతంగా కొనుగోళ్ళు జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమ ంలో నాయకులు మిర్యాల మల్లేశం, కొండా శంకర్, పున్నం రమేష్, పున్నం వెంకటేష్, మాధవరెడ్డి, లింగారెడ్డి, సహదేవులు, శేఖర్, బాసాని రాజు, కల్లూరి శివ, భరత్, మోటె క్రాంతి, ఆరీఫ్, నిఖిల్, జగదీష్, హరిప్రసాద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు



# రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీయే బీర్ల

*ఆలేరు టౌన్, నవంబర్ 24, (ప్రభాతవార్త):*

రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ యే అని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల అయిలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం న తహశీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యల పై ధరణి పోర్టల్ ను రద్దు చేయాలని నిరసన చేపట్టారు.అనంతరం తహసీల్దార్ రామకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని రైతుల విషయాల్లో మోసపూరిత వాగ్దానాలు చేశారని అన్నారు రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి నా ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తా అన్న కేసీఆర్ ఎక్కడ కూడా రుణమాఫీ చేయలేదు .వర్షాలు వస్తున్నా గానీ ఇప్పటి వరకు రైతుల వద్ద కొనుగోలు చేయడం లేదని అన్నారు..రైతులకు ఇచ్చిన వాగ్దానలు అమలుచేయకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.ధరణి లో లోపాలు తీసేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఆలేరులో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి లా ఉందని తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే భర్త ఇద్దరు కలిసి ఎలక్షన్స్ వస్తున్నాయని కారణంతో డబ్బులు వెదజల్లి చాపలకు ఎరవేసినట్టు సర్పంచులను ఎంపీటీసీలను కొనుగోలు చేస్తున్నారని మండి పడ్డారు.2023 సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి,ప్రజలు మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, కర్రే అజయ్, మల్లెల శ్రీకాంత్, కలకుంట్ల లోకేష్, అంగడి ఆంజనేయులు, కుళ్ళ నర్సింహులు, బంద్రు జహంగీర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నా

# ఆలయాల సందర్శన

*రాజాపేట, నవంబర్ 24 (ప్రభాతవార్త)*

రాజాపేటకు చెందిన ఆర్యవైశ్య మహిళలు గురువారం మార్గశిర మాసం ప్రారంభం శుద్ధ పాడ్యమి, పాళీ పాడ్యమి విశేషమైన రోజు కావడంతో సమీప గోపాల్ చెరువు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దీపాలను వెలిగించి నీటిలో వదిలి పూజలు జరిపారు. గోరంత పసుపు, కుంకుమ నీటిలో వదిలి కొండంత పసుపు, కుంకుమలను ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు .పాళీ పాడ్యమి సందర్భంగా సామూహిక పారాయణం చేశారు. అక్కడే సామూహికంగా అల్పాహారం చేసి ఒకరికొకరు బొట్టు పెట్టుకొని పండుగను జరుపుకున్నారు. అంతకుముందు రోజు మంగళవారం కార్తీక మాసం ముగింపు సందర్భంగా పలు మహిమగల దేవాలయాలను దర్శించుకుని పూజలు చేశారు. మొదటగా నాగిరెడ్డిపల్లి సమీపంలోని శ్రీ రమణానంద స్వామి వారి ఆశ్రమ, ఆలయాన్ని దర్శించుకున్నారు. శివునికి అభిషేకాలు, బంగారు లింగానికి పంచామృతాభిషేకాలను గోత్రనామాలు పఠించుకుంటూ పూజలు చేశారు. అనంతరం దేవాలయాల సమూహాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని వత్తులు, దీపాలు వెలిగించుకున్నారు .అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. సుంకి శాల ఆలయ దర్శనం, వేములకొండ వద్ద శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ సందర్శన చేశారు. శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు కొలనులోని శ్రీ స్వామివారి నామాల కలిగిన చేపలను దర్శించుకుని పూజలు చేశారు. కార్తీక మాసంలో ఆలయాల సందర్శన, కార్తీక దీపాలు వెలిగించడం, వత్తులను వెలిగించడం కార్యక్రమాలను చేపట్టడంతో పాటు రాజాపేట లోని ఆలయాల్లో నిత్య పూజలు చేశారు. పాలీపాడ్యమి పండుగ సందర్భంగా రాజాపేట గోపాల్ చెరువు వద్ద పూజలు చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆర్యవైశ్య మహిళలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలంటూ గంగమ్మకు వడి బియ్యం సమర్పించారు.

# రాజాపేటలో ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు

*రాజాపేట, నవంబర్ 24 రాజాపేట*

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం రాత్రి శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు బెజుగం రాజేశ్వర్ గుప్త ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. మొదటగా భజన, సంకీర్తనలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి, నీరాజన కార్యక్రమాలు నిర్వహించారు. చప్పట్లతో పాటలు పాడుకుంటూ సామూహికంగా కేక్ కట్ చేశారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు పుల్లూరి శ్రీనివాసులు, బిర్రు బాలకిషన్ ,బిర్రు సుదర్శన్, బిర్రు శ్రీనివాసులు డాక్టర్ జ్ఞానేందర్ ,మార్త జగదీశ్వర్, నంగునూరి రాజు, సోమయ్య, శ్రీనివాసులు ,నాళ్ళ శేఖర్, ఇమ్మడి నరసింహులు, ఉప్పల శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, ఊట్కూరి శ్రీనివాసులు, పుట్ట బత్తిని వెంకటేశం, నమిల మహేందర్ గౌడ్, పెద్ది సంతోష్ కుమార్ , మహిళలు, చిన్నారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదినం సందర్భంగా బాబా చిత్రపటం వద్ద ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఆలయం ముందు దీపాలు వెలిగించారు. సుమారు మూడు గంటల పాటు సత్యసాయిబాబా నామస్మరణతో ప్రాంతమంతా మార్మోగింది.

# తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు

*డిండి, నవంబర్ 24 (ప్రభాతవార్త)*

తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం టీఎస్ యుటిఎఫ్ డిండి మండల మహాసభలు జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి యందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎడ్ల సైదులు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ఉపాధ్యాయుల మీద అధిక భారం పడుతుందని, ముందుగా పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, అలాగే మౌలిక వసతులు కల్పించి,పారిశుద్ధ కార్మికులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. తర్వాత మండల నూతన కమిటీని ఎన్నికల అధికారి ఎల్.సత్యనారాయణ, ఎన్నికల పరిశీలకులు గిరి.యాదయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ ఏకగ్రీవం...టిఎస్ యుటిఎఫ్ డిండి మండల అధ్యక్షులుగా జి.రామారావు, ఉపాధ్యక్షులుగా కె.జయరాజు,ఎం.సుజాత, ప్రధాన కార్యదర్శిగా ఎన్.పవన్, కోశాధికారిగా వి.శ్రీనయ్య, మహిళా కన్వీనర్‌గా ఉపారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నిరసన

*చందంపేట, నవంబర్ 24, (ప్రభాతవార్త):*

గురువారం చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతవత్ నాగేశ్వర్ నాయక్ అధ్వర్యం తహసీల్దార్ కార్యాలయం ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోడు భూముల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించి ధరణి లోపాలను సవరించి రైతులకు న్యాయం చేయాలని చందంపేట ఎంపీపీ పార్వతి చందు నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు రైతులకు రుణ మాఫీ కాలేదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేనవత్ లచ్చిరామ్ నాయక్ కో ఆప్షన్ మెంబర్ సాదిక్ ,ఎంపీటీసీ నోముల మలయ్య,మాజీ సర్పంచ్ బాధ్య నాయక్,రాములు నాయక్ ,మన్మథ రెడ్డి గారు,ఎంపీటీసీలు మంజుల మోతీ లాల్ నాయక్ ,రామకృష్ణ రెడ్డి గారు,మెండు పుల్లయ్య, మకట్ లాల్ నాయక్, సూర్య నాయక్,వెంకటయ్య ,గుంటేటి శ్రీధర్, బాను, గిరి, కెస్య నాయక్, జాలందర్ ,చంద్రు నాయక్,వెంకట్ రెడ్డి, గణేష్, గోవిందు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన దర్గా ఉత్సవాలు

*డిండి, నవంబర్ 24 (ప్రభాతవార్త)*

డిండి మండలంలోని మహబూబ్ సుబాని చిల్లా దర్గా ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో గురువారం షాదీఖానా నుంచి గంధోత్సవం తీశారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున ముస్లింలు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా దర్గా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మైనారిటీ కమిటీ అధ్యక్షులు ఖాదర్ పేర్కొన్నారు.

# నమిలలో సత్యసాయి జన్మదిన వేడుకలు

*రాజాపేట, నవంబర్ 24, (ప్రభాతవార్త*

రాజాపేట మండలం నేమిల గ్రామంలో బుధవారం భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన అనంతరం భజనలు సంకీర్తనలు, కేక్ కటింగ్ ,తీర్థ ప్రసాద వితరణ, నారాయణ సేవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి భక్తులు ప్రజలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం

*తుంగతుర్తి, నవంబర్ 24, (ప్రభాతవార్త):*

రైతుల సమస్యలను ప్రభుత్వం రు పట్టించుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దింగిరి గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు టీపీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేసి డీటీ పుష్పకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రైతుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పట్టాదారు హక్కులకు భంగం కలిగించేలా ధరణి పోర్టల్ అనే ఒక నిలకడలేని పోర్టల్ ను టీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చి రైతులకు ఉరితాడు బిగించిందని అన్నారు. రామచంద్రు, సోమయ్య, ప్రభాకర్, సుధాకర్, వెంకన్న, మహేందర్, భగవాన్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలి

*మునగాల, నవంబర్ 24 ప్రభాతవార్త*



రైతుల రుణాలను వెంటనే మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ ఏకకాలంలో రుణ మాఫీ చేయాలన్నారు. రైతులు ఎదుర్కొ ంటున్న సమస్యలను తక్షణమే పరి ష్కరించడంతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, మార్కెట్ సదుపాయం కల్పించాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, మండవ చంద్రయ్య, కాలె సామేల్, చిన్నా, కాసర్ల వెంకట్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద భాదితులను ప్రభుత్వం ఆదుకోవాలి

*మునగాల, నవంబర్ 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన బాదిత కటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని రోడ్డు ప్రమాద భాదితులను వా రి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాద భాదితులకు ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి సహాయం చేయలేదన్నారు. మాజీ మంత్రి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు సైతం ప్రకటనటకే పరిమితమయ్యారే తప్ప రోడ్డు ప్రమాద భాదితులకు ఇంత వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు. అదే విధంగా జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు జిఎంఆర్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను సివిల్ హాస్పిటల్‌గా మార్చి 24 గంటలు స్థానిక ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, జనవేదిక నాయకులు సీతారాం, రాఘవరెడ్డి, శివ, పసుపులేటి సందీప్, నాగరాజు, శ్రీను, నవీన్, వెంకన్న, ముస్తఫా పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*




ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభ ఈ నెల 27 నుండి 29 వరకు యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు గురువారం నడి గూడెంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మేరకు మండలంలో పోస్టర్లు, కరపత్రాలతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలన్నారు. పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ సభలకు హాజరవుతున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దేవరంగుల వీరన్న, మేరె ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా సాధనకై ఉద్యమిద్దాం

*కోదాడ టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త*

అమరవీరుల ఆశయసాధన, శాస్త్ర విద్య సాధనకై ఉద్యమించాలని ఎఐకె ఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక లాల్‌బంగ్లాలో జరిగిన పిడిఎస్‌యు ప్రతినిధుల మహాసభలో ముందుగా బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షుడు పోలబోయిన కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డేవిడ్‌కుమార్ మాట్లాడుతూ జార్జిరెడ్డి, జంపాల వారసత్వంలో 48 స ంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక విజయాలు సాధించిందని, ఎనో ్న ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగిన విప్లవ విద్యార్థి సంఘం పిడి ఎస్‌యు అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువస్తూ పేదవాడికి విద్యను దూరం చేస్తున్నాయన్నారు. కెజి టు పిజి ఉచిత విద్య ప్రవేశపెడతామని హామీ ఇచ్చిన కెసిఆర్ నేడు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, కార్పోరేట్ విద్యను పెంచి పోషి స్తున్నారన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులపై ఉద్యమించి శాస్త్రీయ




విద్యా సాధనకై ఉద్యమించి సాధించాలన్నారు. అనంతరం నూతన కార్య వర్గాన్ని 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పోలెబోయిన కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా మాలోతు చందర్‌రావు, సభ్యులుగా జలగం సుమంత్, జక్కుల సుధాకర్, పిడమర్తి భరత్, రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, కామళ్ల బాలు, నూనె కళ్యాణ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో కోటయ్య, రవి, సైదులు, ఉదయగిరి, ఉమేష్, నాగేష్, కోటయ్య, భిక్షం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

*కోదాడ రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త*

రైతులకు ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు నిరసనగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే ఛలో రాజ్‌భవన్ కార్యక్రమంలో రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో జరిగిన అఖిల పక్ష రైతు సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర కల్పించేందుకు చట్టం చేయాలని, పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు పూర్తి నష్టపరిహారం చెల్లించే విధంగా పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, రైతులకు నెలకు రూ. 5 వేలు పెన్షన్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లఖీంపూర్‌కేర్



హత్యాకాండకు భాద్యులైన కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రాను కేంద్ర మంత్రి వర్గం నుండి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, దేవరం వెంకటరెడ్డి, సైదా, పి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం పార్టీ ఆధ్వ ర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నందున సదరు పోర్టల్‌ను రద్దు చేయాలన్నారు. రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూముల సమస్యలు పరిష్కరించాలన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నాగేశ్వరరావుకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు గోవర్ధన్, నలమాద వీరబాబు, కాసాని గోపినాథ్, లక్ష్మారెడ్డి, రవి, శివ, వెంకన్న, లక్ష్మణ్, విజయ్, వంశీ, శ్రీకాంత్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ జిల్లా మహాసభలను దిగ్విజయం చేయాలి

*కట్టంగూర్, నవంబర్ 24 ప్రభాతవార్త*



డిసెంబర్ 5వ తేదీన జరిగే టిఎస్ యూటిఎఫ్ జిల్లా మహా సభలను వి జయ వంతం చేయాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నర్రా సరళ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం కట్టంగూర్ మండలకేంద్రంలో కెజిబివి ఉపాధ్యాయులతో కలిసి జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో తక్షణమే ఖాళీగావున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఉపాధ్యాయినిలు విలసిత, కృష్ణవేణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీక మాస పూజలు

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*

కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేపట్టారు. నెల రోజుల పాటు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముగింపు సందర్భంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి భక్తులు ఆలయా లకు వెళ్లి కుంభ ఒత్తులను వెలిగించుకుని పూజల్లో పాల్గొన్నారు. మండలం లోని వివిధ గ్రామాల్లోని ఇళ్లల్లో సైతం కుంభ ఒత్తులు వెలి గించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## అయ్యప్ప మాలధారుల ఇరుముడి

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, శ్రీ షిర్డి సాయిబాబా మందిరాల్లో సుమారు 100 మంది అయ్యప్ప మాలధారులు ఇరుముడి కట్టుకుని శబరిమలై బయలుదేరారు. మండలం రోజుల పాటు ఎంతో నిష్టతో ఉంటూ పూజా కార్యక్రమాలు చేపడుతూ ఇరుముడితో శబరిమలైకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు మంత్రోచ్చరణల మధ్య ఇరుముడి కార్యక్రమం జరిగింది. కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైన్‌మెన్ యాదయ్యగౌడ్ మృతితో విషాదఛాయలు

*కట్టంగూర్, నవంబర్ 24 ప్రభాతవార్త*

విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మండలకేంద్రానికి చెందిన యరుకల యాదయ్యగౌడ్ మృతితో కట్టంగూర్‌లో విషాదఛాయలు అలము కున్నాయి. వివరాల్లోకి వెళితే మండలకేంద్రానికి చెందిన యాదయ్య గౌడ్ నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో విద్యుత్‌లైన్ మెన్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఛాతిలో నొప్పిగా ఉందనడంతో కుటింబికులు హైద్రాబాద్‌లోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగానే యాదయ్యగౌడ్ మృతిచెందాడు. అందరితో కలగొలుపుగా ఉండే యాదయ్యగౌడ్ మృతితో కట్టంగూర్‌లో విషాదఛాయలు అలము కున్నాయి. ఆయన కుటింబికులు విలపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. యర్కల యా దయ్య గౌడ్ మృతిపట్ల పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

*నల్లగొండ,నవంబర్ 24, ప్రభాతవార్త*

తెలంగాన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, వచ్చే జనవరి నెల 15వ తేదీనాటికి అర్హులైన లబ్దిదారులకు కేటాయించేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లాల వారీగా ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు, లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల పంపిణి, మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్ పనుల గురించి మంత్రి ప్రస్తావిస్తూ, కలెక్టర్‌లకు దిశా నిర్దేశం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల పథకానికి మొత్తం 18 వేల కోట్ల రూపాయల వ్యయం అవుతుండగా, ఇప్పటికే ప్రభుత్వం దాదాపు 12 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు. ఈ పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్న దృష్ట్యా, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు, పంపిణీ ప్రక్రియలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు జిల్లా పాలనాధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా రెండు వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు దాదాపుగా పూర్తయినందున, లబ్దిదారుల ఎంపిక, పంపిణి ప్రక్రియలపై దృష్టిసారించాలని సూచించారు. ఇందులో ఇప్పటికే 33 వేల మంది లబ్దిదారులను ఎంపిక చేసి, 26 వేల మందికి ఇళ్ల కేటాయింపులు పూర్తి చేయడం జరిగిందని వివరించారు. సంబంధిత నియోజకవర్గాల శాసన సభ్యులను సంప్రదించి మిగతా 7 వేల మందికి కూడా సాధ్యమైనంత త్వరగా పంపిణీ చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. ఇంకనూ 69 వేల మంది లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉన్నందున, నిబంధనలను అనుసరిస్తూ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి వేముల సూచించారు. అర్హుల గుర్తింపు, ఇళ్ల కేటాయింపు ప్రక్రియలు ఏకకాలంలో జరగాలన్నారు.18 వేల ఇండ్లు సకల హంగులను




సంతరించుకుని ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నందున, ఎంతమాత్రం తాత్సారం చేయకుండా తక్షణమే వాటిని లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. ఇళ్ల పంపిణి పూర్తయిన వెంటనే నిర్ణీత ప్రొఫార్మా ప్రకారంగా వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తేనే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం నుండి గ్రామీణ ప్రాంత ఇళ్లకు సంబంధించి ఒక్కో యూనిట్ కు 72 వేల రూపాయలు, అర్బన్ ప్రాంతం లో ఉన్న వాటికి లక్షన్నర రూపాయల చొప్పున నిధులు మంజూరవుతాయని మంత్రి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. 45 వేల ఇండ్లకు మంజూరీ తెలిపిన సమయంలోనే మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించిన నిధులను కూడా జత చేయడం జరిగిందన్నారు. వాటిని మినహాయిస్తే, మిగతా డబుల్ బెడ్ రూమ్ కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుద్దీకరణ, నీటి వసతి, సెప్టిక్ ట్యాంక్, అప్రోచ్ రోడ్ వంటి పనుల కోసం 205 కోట్ల రూపాయలను మంజూరు చేశామని, మరో 255 కోట్ల రూపాయలను కేటాయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, తుది దశలో ఉన్న నిర్మాణాలను, మౌలిక సదుపాయాలను శీఘ్రగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ మాట్లాడుతూ, సంక్రాతి పండుగ నాటికి డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీని ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేసుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రతి వారం ఈ పథకం అమలు తీరు, పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించాలన్నారు. తాను కూడా క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతానని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలోనే ఇతర ఏ రాష్ట్రాలలోనూ ఈ తరహా అన్ని వసతులతో కూడిన రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల పంపిణీ పథకం అమలులో లేదని, నిర్దిష్ట గడువులోగా లబ్దిదారులకు వీటిని పంపిణీ చేసి ప్రభుత్వ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని హితవు పలికారు. ఈసందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే పలుచోట్ల పూర్తయిన డబుల్ బెడ్ రూంలు లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందని మంత్రి దృష్టికి తెచ్చారు. తుదిదశలో ఉన్న మిగతా నిర్మాణాలను సైతం పూర్తి చేసి, గడువులోపు లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పోడు భూముల పరిశీలన, గ్రామ సభల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి కలెక్టర్లకు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ లు ఖుష్బూ గుప్తా, భాస్కర్ రావు, గృహ నిర్మాణ పి.డి.రాజ్ కుమార్,, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌తో రైతులకు ఇబ్బందులు

## మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*కొండమల్లేపల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులపట్ల శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. గురువారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూర్ వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అదేశాల మేరకు ధరణి పోర్టల్ భూ-వ్యవసాయ సమస్యలపై మండల కేంద్రం లోని చౌరస్థాలో నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న అవకతవకలను సరిచేయక పోవడంతో ఇబ్బందులు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి కారణంగా లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని సరిచేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సోదరులు ఎదుర్కొంటున్న



ప్రధాన సమస్యలైన ధరణి, రైతు రుణమాఫీ, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 2014-2018 మధ్య ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా రైతులకు లక్ష రూపాయాల రుణ మాఫీ ఒక్క సారి కాకుండా ఆరు విడుతలలో చేయడం వలన రైతులకు వడ్డీలకు కూడా సరిపోలేదని ఆరోపించారు. 2018 ఎన్నికల రుణమాఫీ అమలు ఇప్పటికి అమలు కాలేదన్నారు. ఈనెల 30న అసెంబ్లీ నియోజక వర్గాల స్థాయిలో రెవెన్యూ డివిజన్ ఆధీనుల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని, డిసెంబర్ 5న అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల ముందు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదీపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ఏ.సిరాజ్‌ఖాన్,వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచులు గడ్డం శ్రీరాములు, ఇస్లావత్ రాజేష్‌నాయక్, కోర్ర లచ్చిరాంనాయక్, రమావత్ రాజునాయక్, జగన్,పెద్దిశెట్టి సుధాకర్, నాయినీ ప్రభాకర్‌రెడ్డి, బోడ్డుపల్లి సైదులు, ట్రైనర్ ఖాన్, అందుగుల లింగయ్య, అందుగుల బక్క లయ్య, కేద్ర నాగరాజు, ఎల్లయ్య, మంగ్యా నాయక్, యేకుల సురేష్, ఐతేపాక సుమన్, యండి ఖదీర్, సేవా నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# ధాన్యం ఎగుమతులు వేగవంతం చేయాలి

*పెన్‌పహాడ్ నవంబర్ 24 ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యం ఎగుమతులను వేగవంతం చేయాలని జిల్లా మానిటరింగ్ అధికారి కమలాకర్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని చీదేళ్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం తేమ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు మ్యాచర్ చూసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతులయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు అనంతరం రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, రవీందర్ ,వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ యువజన సంఘం అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*నల్లగొండ,నవంబర్ 24, ప్రభాతవార్త*

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర నల్లగొండ జిల్లా పరిధిలోని ఉత్తమ యువజన సంఘం, మహిళ మండలిలకు 2022-23 సంవత్సరమునకు అందించే అవార్డుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యూత్ ఆఫీసర్ భూక్య ప్రవీణ్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్రంలో అనుసందనమైన యువజన సంఘాల వారు 18 నుండి 29 సంవత్సరాలలోపు వయసు కలిగిన యువతి యువకులు ఉండాలని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, రక్త దానం, తదితర సామాజిక సంక్షేమం మరియు అభివృద్ధి కార్యకలాపాలు - 2021 ఏప్రిల్ నుండి మార్చి 2022 వరకు నిర్వహించిన కార్యక్రమాలు, ఫోటోలు, పత్రిక ప్రచురణలు, ప్రగతి నివేదిక, మరియు 2021-22 సంవత్సరం ఆడిట్ నివేదిక దరఖాస్తును జత చేసి డిసెంబర్ 5, 2022వ తేదీలోగా నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన యువజన సంఘానికి రూ. 25 వేల నగదు, ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నాట్లు పేర్కొన్నారు. తదితర వివరాలకు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం లేదా 9052798602 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

*దేవరకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త*



ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, గురువారం మండలంలోని కొండ భీమనపల్లి చెరువు , పర్వతాలు చెరువు నీటిని విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామన్నారు, సాగు తాగునీరుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు, సమైక్య రాష్ట్ర పాలనలో రైతులను పట్టించుకున్న నాధుడే లేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమమే తమ ప్రధాన ఎజెండాగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, కమిషనర్ వెంకటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కట్ట కొమ్ము తండా సర్పంచ్ శివయ్య, హనుమంతు, నరసింహ, కడారి తిరుపతయ్య, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*నకిరేకల్,నవంబర్ 24, ప్రభాతవార్త*



మానవ హక్కుల వేదిక నల్లగొండ జిల్లా తొమ్మిదవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి వీరస్వామి పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో గురువారం నాడు కరపత్రం ఆవిష్కరించారు నల్గొండ పట్టణంలోని జూనియర్ లెక్చరర్స్ భవనం లో ఈనెల 26న నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు స్వేచ్ఛగా జీవించే హక్కు కై హక్కుల పరిరక్షణకై మానవ హక్కుల వేదిక పోరాడుతుందని ప్రజలు ప్రజాసామికవాదులు కార్మికులు కర్షకులు తరలిరావాలని ఆయన కోరారు ఈ కరపత్ర ఆవిష్కరణలో బీసీపీ జిల్లా కార్యదర్శి గాజుల శ్రీనివాస్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్టా సత్తయ్య బిఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు చెడిపల్లి కాశీరాం వెంకన్న బొడిగె శీను పాల్గొన్నారు.